నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
నిజామాబాద్-కామారెడ్డి
శనివారం | అక్టోబర్ 26, 2024 | www.navatelangana.com

వరి కోసేందుకు వెళ్లి.. ప్రమాదవశాత్తు కరెంట్‌షాక్‌తో వ్యక్తి మృతి



నవతెలంగాణ-ఎల్లారెడ్డి

హార్వెస్టర్‌తో వరి కోసేందుకు వెళ్లిన వ్యక్తి.. ప్రమాదవశాత్తు కరెంటు షాక్ తగిలి మృతి చెందిన ఘటన శుక్రవారం ఎల్లారెడ్డి మండల పరిధిలోని ఆజామాబాదు గ్రామంలో చోటుచేసుకుంది. ఎస్ఐ మహేష్ తెలిపిన వివరాల ప్రకారం కర్ణాటక రాష్ట్రానికి చెందిన యువరాజు (38) హార్వెస్టర్ మిషన్‌పై హెల్పర్‌గా పనిచేస్తూ గత 4 రోజుల కిందట మండలంలోని ఆజామాబాద్ గ్రామానికి వచ్చాడు. గ్రామానికి చెందిన తౌర్యా నాయక్ పొలంలో వరి కోత కోయడానికి వెళ్లగా అక్కడ ఉన్న విద్యుత్ తీగలు తగిలి షాక్‌తో అక్కడికక్కడే మృతి చెందాడు. మృతదేహాన్ని పోస్టుమాస్టర్ నిమిత్తం ఎల్లారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుడి భార్య లక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేపట్టినుట్టు ఎస్సై మహేష్ తెలిపారు.

పాము కాటుతో యువకుడు మృతి

నవతెలంగాణ-నాగిరెడ్డిపేట్

నాగిరెడ్డిపేట్ మండలంలోని గోపాల్‌పేట్‌కు చెందిన పోసన్న గారి కృష్ణ (17) గురువారం రాత్రి పాము కాటుకు గురై మృతి చెందాడు. స్థానికుల వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన పోసన్న గారి శ్యాం కుమార్ కుమారుడు పోసన్న గారి కృష్ణ రాత్రి పడుకున్న సమయంలో ఇంట్లో చొరబడిన పాము కృష్ణకు కాటు వేసింది. కాటు వేసినట్టుగా కృష్ణ గమనించలేదు కొద్దిసేపటి తర్వాత పాము కాటేసిన కాలికి మంటగా ఉందని తెలపడంతో స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అక్కడి నుండి మెదక్ ఆసుపత్రికి తరలించారు. అప్పటికే ఆలస్యమవడంతో పరిస్థితి విషమించి మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు.



కృష్ణ(ఫైల్)



సమస్య ఎక్కడో.. సీపీఐ(ఎం) అక్కడ

ప్రజాపోరాటాల సారథి

- నేటి నుంచి పార్టీ నిజామాబాద్ జిల్లా 23వ మహాసభలు
- ఇది వరకు చేపట్టిన పోరాటాలతో సమీక్షించుకోవడంతో పాటు భవిష్యత్తు ఉద్యమాలకు సన్నద్ధమే లక్ష్యంగా రెండు రోజుల పాటు నిర్వహణ
- నేడు ధర్నా చౌక్ నుంచి ర్యాలీ.. రాజీవ్‌గాంధీ ఆడిటోరియంలో బహిరంగ సభ
- హాజరుకానున్న రాష్ట్ర కార్యదర్శివర్గసభ్యులు ఎస్ వీరయ్య, జ్యోతి, పాలడుగు భాస్కర్

నవతెలంగాణ-కంఠేశ్వర్

కార్మికుల, రైతుల సమస్యలతో పాటు సామాన్య ప్రజల ఇక్కట్లపై అలుపెరగని పోరాటం చేస్తున్న ప్రజాపోరాటాల వారధి సీపీఐ(ఎం). సమస్య ఎక్కడ ఉంటే అక్కడ సీపీఐ(ఎం) ఉంటూ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రజలను భాగస్వాములు చేస్తూ పోరాటం చేస్తుందనడంలో అతిశయోక్తి కాదు. నాయకులపై ఎన్ని నిర్బంధాలు విధించినా.. ఎన్ని అక్రమ కేసులు బనాయించినా.. ప్రజాపోరాటం వీడలే. చేపట్టిన పోరాటాలను ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ, భవిష్యత్తులో చేపట్టబోయే ఉద్యమాలపై దిశానిర్దేశం చేసుకుంటూ ముందుకు సాగుతు న్నది. దీంట్లో భాగంగా నేటి నుంచి సీపీఐ(ఎం) నిజామాబాద్ జిల్లా 23వ మహాసభలు నిర్వహించకోనుంది. నగరంలోని 26న రాజీవ్‌గాంధీ ఆడిటోరియంలో బహిరంగ సభ, 27 అంబేద్కర్ భవన్‌లో ప్రతినిధుల సభ నిర్వహించనున్నారు. మూడేండ్లకోమారు జరిగే ఈ మహాసభల్లో.. ఇటీవల కాలంలో పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన ఉద్యమాలను సమీక్షించుకో నున్నారు. భవిష్యత్ కర్తవ్యాలను నిర్దేశించుకుంటూ నిత్యనూ తనంగా ప్రజాపోరాటాలు చేప ట్టేందుకు సిద్ధమవు తుంది.



మహాసభలు జరిగే రాజీవ్‌గాంధీ ఆడిటోరియం వద్ద ఏర్పాట్లు పరిశీలిస్తున్న రమేశ్‌బాబు, పార్టీ జెండాలు కడుతున్న కార్యకర్తలు



సీపీఐ(ఎం) ఇండ్ల స్థలాల పోరాటంలో భాగంగా ఏర్పాటు చేసుకున్న నివాసాల వద్ద వంట చేసుకుంటున్న ఓ మహిళ (ఫైల్)

ఇటీవల చేపట్టిన పోరాటాలపై సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి రమేశ్‌బాబు నవతెలంగాణకు వివరించారు. ఆ విశేషాలు ఆయన మాటల్లోనే..

నిజామాబాద్ జిల్లా ప్రధానంగా వ్యవసాయంపై ఆధారపడిన జిల్లా. ఈ రంగంలో చాలా మంది అసంఘటిత కార్మికులు ఎక్కువగా ఉన్నారు. పసుపుకు గిట్టుబాటు ధర ఇవ్వడంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయి. ఆ దిశగా పసుపునకు గిట్టుబాటు ధర కల్పించేందుకు రైతులతో కలిసి ఉద్యమాలు చేపట్టింది. ఎన్నికల అంశంగా మారిన పసుపు బోర్డు అంశాన్ని ఎప్పటికప్పుడు గుర్తు చేస్తూ రైతుల పక్షంగా నిలుస్తూ పోరాటాలు చేపట్టింది. గ్రామాల నుంచి మొదలుకొని జిల్లా స్థాయి వరకు పసుపు బోర్డు ఏర్పాటుకు పోరాటాలు చేపట్టింది. వ్యవసాయానికి అనుబంధంగా జిల్లాలో ఎక్కువ సంఖ్యలో రైస్‌మిల్లులు ఉన్నాయి. నిత్యం ప్రమాదాల బారిన పడుతున్న రైస్‌మిల్ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించడానికి పోరాటాలు చేపట్టింది.

జిల్లాలో బీడీ కార్మికులు ఎక్కువ సంఖ్యలో ఉన్నారు. కానీ పని దినాలు తగ్గాయి. కనీస కూలి వారికి లేదు. కుటుంబాలు అభివృద్ధి చెందడం లేదు. అందుకు అనుగుణంగా పని దినాలు పెంచాలని కనీస కూలీ ఇవ్వాలని జీవన అభివృద్ధి పెంచేందుకు పోరాటాలు చేపట్టింది. బీడీ కంపెనీ స్థాయిలో ఆందోళనలు చేపట్టారు. బీడీ యజమానుల అసోసియేషన్‌తో చర్చలు జరుపుతూ వేతనాల పెంపుదలలో కృషి చేసింది. అదేవిధంగా అంగన్‌వాడీ ఆశా వర్కర్లు, మున్సిపల్ కార్మికులు, మున్సిపల్ వర్కర్లు, గ్రామపంచాయతీ, కార్మికులందరికీ కనీస వేతనం అమలు చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, ఇండ్లు లేని వారికి ఇండ్ల స్థలాలు ఇవ్వాలని, ఇండ్లు ఇవ్వాలని ఆందోళనలు చేపట్టింది.

గుడిసెల పోరాటం

ఎన్నికల సమయంలో నిరుపేదలకు ఇండ్లు, ఇండ్ల స్థలాలు ఇస్తామని హామీ ఇచ్చి.. అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన హామీ అమలు చేయకపోవడం పాలకులకు పరిపాటిగా మారింది. దీంతో పేదలను సమీకరించి జిల్లా వ్యాప్తంగా ఎక్కడికక్కడ గుడిసెల పోరాటం చేపట్టింది. ప్రభుత్వ భూములు గుర్తించి పేదలతో గుడిసెలు వేయించింది. గతంలో భూ పోరాటం జరిపి ఉద్యమాలు చేసి పట్టాలు సైతం ఇప్పించిన బాటలో ప్రస్తుతం ముందుకు వెళ్తనారు.

మౌలిక వసతులు సదుపాయాల కోసం సమస్యల పరిష్కారం కోసం కార్యక్రమాలు చేపట్టడం ధర్నాలు చేయడం నిత్యకృత్యం. వాటి వలన కొన్ని ప్రాంతాలలో సమస్యల పరిష్కారానికి మౌలిక సదుపాయాల ఏర్పాటుకు వసతుల సౌకర్యాలను మెరుగుపరిచింది. కార్మికులపై పనిభారం మోపి కనీస వేతనాలు అమలు జరపకుండా కార్మిక పోరాటాలు చేస్తేనే పరిష్కారం అవుతుందనే దిశగా పోరాటాలకు పిలుపునిస్తూ ముందుకు సాగుతుంది.

వీడీసీల ఆగడాలపై అలుపెరగని పోరు

నిజామాబాద్ జిల్లాలో రోజురోజుకు గ్రామ అభివృద్ధి కమిటీల వేధింపులు జరుగుతూనే ఉన్నాయి. వాటిపై స్పందిస్తూ వీడిసిలకు వ్యతిరేకంగా నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తుంది. చట్టాన్ని చేతులోకి తీసుకుంటూ బలహీన వర్గాలపై దాడులు చేస్తూ, బహిష్కరణ వేటు విధించడంపై పోరునడిపింది. వీడీసీలు పోలీసులతో కలిసి ప్రభుత్వాల అండదండలతో చెలరేగిపోవడాన్ని వ్యతిరేకిస్తూ వాటిని ఎత్తివేయాలని ఉద్యమించడం జరిగింది. సీపీఐ(ఎం) పోరాటాల వలన.. పోలీసులు స్పందించి చేసులు నమోదు చేస్తూ చర్యలకు ఉపక్రమించడంతో వీడీసీల ఆగడాలు కొద్దిమేర తగ్గాయి.

భవిష్యత్తు కార్యాచరణ రూపొందించుకొని..

నేడు జరిగే సీపీఐ(ఎం) నిజామాబాద్ జిల్లా 23వ మహాసభలలో ఇది వరకు చేపట్టిన పోరాటాలను సమీక్షించుకొని భవిష్యత్తు కార్యచరణను రూపొందించుకొని ముందుకు సాగనున్నారు. ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తూ సమస్యల పరిష్కార దిశగా పార్టీ పనిచేస్తుంది.

తప్పులను ఉపేక్షించబోదు

బలహీన వర్గాల ప్రజలకు భరోసా కల్పించే విధంగా సీపీఐ(ఎం) ముందుకు వెళుతుంది. పార్టీ నియమ నిబంధనలను పార్టీ సిద్ధాంతాలను పాటించకుండా ఉపేక్షించరాదు. ఒకవేళ ఉపేక్షించినా జిల్లా స్థాయిలో పనిచేసే వారికి నిర్లక్ష్యంగా కనిపించినా నోటీసు ఇచ్చి వివరణ తీసుకుంటుంది. అనినీతి, పక్షపాతం వహించినట్టు నిరూపితమైతే సదరు నాయకులను, కార్యకర్తలను నిర్దాక్షిణంగా బహిష్కరిస్తుంది. అవినీతి పక్షపాతం స్వార్థం వాటిని క్షమించదు. జిల్లాలో తప్పులు చేసిన ఎవరిని పార్టీ క్షమించదు.

ప్రజాబలాన్ని కాపాడుకుంటూ..

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి రమేశ్‌బాబు



జిల్లా ప్రజా బలాన్ని కాపాడుకోవడం ఉద్యమాన్ని నిలబెట్టడం కృషి చేస్తున్నాం. ప్రభుత్వాలు పోరాటాలపై అనేక పోలీస్ ఆంక్షలు పెట్టిన నేపథ్యంలో అనేక షరతులను తట్టుకొని ముందుకు కొనసాగుతున్నాం. సీపీఐ(ఎం) తీసుకునే నిర్ణయాన్ని, నిర్మాణాన్ని అన్నీ మండలా లలో మరింత బలోపేతం చేస్తూ ముందుకు సాగుతున్నాం. నేడు, రేపు అనగా 26, 27న రాజీవ్ గాంధీ ఆడిటోరియంలో జరుగుతున్న పార్టీ జిల్లా 23వ మహాసభలను జయప్రదం చేయండి. నేడు ఉదయం గంటలకు 10 గంటలకు మహాసభ సందర్భంగా ధర్నా చౌక్ నుంచి ర్యాలీ రైల్వే స్టేషన్ మీదగా రాజీవ్ గాంధీ ఆడిటోరియం వరకు ఉంటుంది. అనంతరం రాజీవ్ గాంధీ ఆడిటోరియంలో బహిరంగసభ కొనసాగుతుంది. సభకు సీపీఐ(ఎం) కార్యదర్శివర్గ సభ్యులు ఎస్ వీరయ్య, టి జ్యోతి పాలడుగు భాస్కర్, రాష్ట్ర కమిటీ సభ్యులు ఎస్వీ రమ హాజరవుతున్నారు.

బీఎస్ఎన్ఎల్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

దేశవ్యాప ఆందోళనల్లో భాగంగా
నగరంలో మధ్యాహ్న భోజన విరామం వేళ నిరసన



నిరసనలో మాట్లాడుతున్న ఈవీఎల్ నారాయణ

నవతెలంగాణ-కంఠేశ్వర్

బిఎస్ఎన్ఎల్ ఉద్యోగుల వేతన సవరణ చేపట్టాలని, రిటైర్‌మెంట్ పెన్షన్ సవరించాలని, బీఎస్ఎన్ఎల్‌కు 4జీ, 5జీ సర్వీసులను వెంటనే ప్రారంభించాలని ఉద్యోగులు డిమాండ్ చేశారు. క్యాజువల్ కాంట్రాక్టు వర్కర్స్ సమస్యలను పరిష్కరించాలని, ఈపీఎఫ్, ఈఎస్ఐ, సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు. బిఎస్ఎన్ఎల్ ఎంప్లాయిస్ యూనియన్, ఏఐబిడిపిఏ, బిఎస్ఎన్ఎల్ సిసి డబ్ల్యుఎఫ్‌ల కో-ఆర్డినేషన్ కమిటీ దేశవ్యాప్త నిరసనలు చేపట్టాలని పిలుపు ఇచ్చింది. దీంట్లో భాగంగా శుక్రవారం నిజామాబాద్ జిల్లాలో కోఆర్డినేషన్ కమిటీ ఆధ్వర్యంలో భోజన విరామ సమయంలో భారీ ప్రదర్శనలు ధర్నా బిఎస్ఎన్ఎల్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఈవీఎల్ నారాయణ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సాయన్నమధుసూదన్, సిలీల, పాండురంగమ్, ముతెన్న, సుభాష్, క్రిష్ణ, అనురాధ, లత, సాయిలు, బాబన్న పాల్గొన్నారు.

ప్రమాదవశాత్తు గోదావరిలో పడి వృద్ధుడు మృతి

నవతెలంగాణ-ఆర్మూర్



మృతిచెందిన నర్సయ్య

ప్రమాదవ శాత్తు గోదావరిలో పడి ఆలూరు మండల కేంద్రానికి చెందిన వృద్ధుడు కండెల నర్సయ్య (70) మృతి చెందాడు. వివరాల్లోకి వెళ్తే.. నందిపేట్ మండలంలోని ఉమ్మెడ పంచ గూడ బ్రిడ్జి దగ్గర ప్రమాదవ శాత్తు గోదావరిలో పడి నరసయ్య మృతిచెందాడ. కుటుంబీకుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేపట్టినట్టు ఎస్సై హరిబాబు తెలిపారు.

కొనుగోలులో రైతులకు ఇక్కట్లు పెట్టొద్దు

- రైస్‌మిల్లర్లు కొర్రీలు పెట్టకుండా సకాలంలో ధాన్యం తరలించాలి
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి కే చంద్రశేఖర్ డిమాండ్

నవతెలంగాణ-కామారెడ్డి



మాట్లాడుతున్న చంద్రశేఖర్

ధాన్యం కొనుగోలులో రైస్‌మిల్లర్లు రైతులను ఇబ్బందులు పెట్టొద్దని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి కే చంద్రశేఖర్ సూచించారు. కొనుగోలులో కొర్రీలు పెడితే ఉపేక్షించబోమని, రైతులతో కలిసి పెద్దఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. కామారెడ్డి జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో శుక్రవారం విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. కామారెడ్డి జిల్లాలో రైస్ మిల్లర్లు వడ్లు కొనుగోలు చేసే విషయంలో రైతులను ఇబ్బంది పెడితే ఊరుకోమని హెచ్చరించారు. ఆరుగాలం కష్టించి పండించిన ధాన్యాన్ని ఎండ, వానను లెక్కచేయకుండా పాములు, తేళ్లతో సహవాసం చేస్తూ ప్రజలకు అన్నం పెడుతున్న రైతుల కష్టాన్ని గుర్తించకుండా తరుగు పేరుతో, తేమ పేరుతోటి జిల్లాలో ఉన్న రైస్ మిల్లర్లు ఇబ్బందుల గురి చేస్తే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని అన్నారు. ఇప్పటికే కామారెడ్డి జిల్లా కలెక్టర్ రైస్ మిల్లర్లతో సమావేశం ఏర్పాటు చేశారని గుర్తుచేశారు. వడ్లు కల్లాలకు చేరుకున్న తర్వాత వెంటనే ధాన్యాన్ని కొనుగోలు చేయాలని జిల్లాలో వాహనాల కొరత గోనెసంచుల కొరత లేకుండా చూడాలని ఆ దిశగా జిల్లా కలెక్టర్ ఆదేశాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. జిల్లాలో ఏ రైతుకు ఇబ్బంది జరిగిన ప్రధానంగా వడ్లు, వరి పండించిన రైతులకు ఇబ్బందులకు గురి చేస్తే సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో సమరశీల పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్ వెంకట్ గౌడ్, కొత్త నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

రైతుల రాస్తారోకో

ధాన్యం కొనుగోలు చేయాలని డిమాండ్



రాస్తారోకో చేస్తున్న రైతులు..

నవతెలంగాణ-నాగిరెడ్డిపేట్

ధాన్యం కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ రైతులు నిరసన చేపట్టారు. కామారెడ్డి జిల్లా నాగిరెడ్డిపేట్ మండల కేంద్రంలో మెదక్-ఎల్లారెడ్డి ప్రధాన రహదారిపై శుక్రవారం రైతులు రాస్తారోకో చేపట్టారు. కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తరలించి నెలరోజులవుతుందని, కేంద్రాలు ప్రారంభించినప్పటికీ కొనుగోలు మాత్రం చేపట్టడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇటీవల కురిసిన వర్షంతో ఆరబెట్టిన ధాన్యం తడిచి ముద్దయిందని, పలు చోట్ల కొట్టుకుపోయిందని వాపోయారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ధాన్యం కొనుగోలు ప్రారంభించాలని డిమాండ్ చేశారు. సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని తహసీల్దార్ శ్రీనివాసరావుకు అందజేశారు. కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి మనోహర్ రెడ్డి, మాజీ ఎంపీపీ రాజదాస్, సర్పంచ్ల ఫోరం మాజీ అధ్యక్షుడు కృష్ణ, నాయకులు దుర్గారెడ్డి, దేవి సింగ్ తదితరులు పాల్గొన్నారు.

వైద్యం, విద్యకు ప్రాధాన్యత ఇవ్వాలి

- జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హన్మంతు

నవతెలంగాణ-వర్ని(రుద్రూర్)

జిల్లాలో ప్రతి మండల కేంద్రాలలో గల ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాలలో, ప్రభుత్వ పాఠశాలలలో నాణ్యమైన వైద్యం, విద్యను అందించాలని జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హన్మంతు సూచించారు. శుక్రవారం రుద్రూర్ మండల కేంద్రంలో జడ్పీ స్కూల్‌లో అమ్మ ఆదర్శ కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన పనులను పరిశీలించారు. ఆయా తరగతులకు అందిస్తున్న విద్య బోధన, తెలుగు, ఆంగ్ల మధ్యమాలలో వేరువేరుగా జరుగుతున్నా విద్య బోధనను ఉపాధ్యాయులను అడిగి తెలుసుకొన్నారు. విద్యార్థుల సామర్థ్యాని పెంపొందించేలా నాణ్యమైన విద్య బోధన అందించాలని ఉపాధ్యాయులకు చూచించారు. విద్యార్థులు సులువుగా ఆకళింపు చేసుకునేలా అర్థమయ్యే రీతిలో పాఠాలను బోధించాలని సూచించారు. 9వ తరగతి గదిని సందర్శించి విద్యార్థులకు పలు ప్రశ్నలు అడిగి వారి సామర్థ్యం తెలుసుకొన్నారు. ఆయా సబ్జెక్ట్‌లో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారిని మెరుగు పరిచేలా చూడాలని తెలిపారు. అరు బయట మధ్యాహ్నం భోజనం అద్దుతుండటం చూచి వంట గది లేదా అని అడుగగా ఇరుకుగా ఉందని తెలపటంతో గదిని వినియోగించు కోవాలని, విద్యార్థులకు మంచి ఆహారం అందించాలన్నారు. ముందుగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను సందర్శించి వైద్యం సదుపాయా లను పరిశీలించారు స్థానిక నిర్వహిస్తున్న రక్త పరీక్షలు, రోగులకు అందించే సేవలను అడిగి తెలుసుకొన్నారు. గడిచిన నెల రోజుల నుంచి విష జ్వరాల కేసుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. సెప్టెంబర్ నెలలో 7 డెంగ్యూ కేసులు నమోదైనట్లు, అక్టోబర్‌లో రెండు కేసులు పాజిటీవ్ కేసులు నమోదు అయినట్టు తెలిపారు. సీజనల్ వ్యాధులు తగ్గు ముఖం పట్టాయని వైద్యులు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. కలెక్టర్ వెంట సంబంధిత అధికారులు, పంచాయతీ ఈ ఈ శంకర్ తదితరులు ఉన్నారు.



పీహెచ్‌సీలో వైద్య సిబ్బందితో మాట్లాడుతున్న కలెక్టర్

విద్యార్థులకు నాణ్యమైన బోధన అందించాలి

- జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

నవతెలంగాణ-కామారెడ్డి

విద్యార్థులకు నాణ్యమైన బోధన అందించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. శుక్రవారం కామారెడ్డి పట్టణంలోని ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా రాశీ వనంలో కలెక్టర్ మొక్కను నాటారు. అనంతరం ఎన్.సి.సి. విద్యార్థులచే గాడ్ ఆఫ్ హానర్ స్వీకరించారు. కళాశాలలోని కంప్యూటర్ ల్యాబ్, ఫారెస్ట్రీ ల్యాబ్‌లను పరిశీలించి, విద్యార్థులను సంబంధిత సబ్జెక్టుపై పలు విషయాలు అడిగి తెలుసుకున్నారు. కళాశాలలో ఉన్న పనికి రాని స్క్రాప్‌ను నిబంధనల మేరకు తొలగించాలని అన్నారు. అనంతరం ప్రిన్సిపాల్ గదిలో పలు అంశాలపై చర్చించారు. విద్యార్థుల సంఖ్య, హాజరు, బోధన అంశాలపై ప్రిన్సిపాల్ కే.విజయ్ కుమార్ ను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ రంగనాథ్ రావు, కామారెడ్డి తహసీల్దార్ జనార్దన్, లెక్చరర్లు పాల్గొన్నారు.



మొక్క నాటి మట్టిపోస్తున్న కలెక్టర్

సొంత జిల్లాలకు రప్పించి సమస్యలు పరిష్కరించాలి



వినతిపత్రం అందజేస్తున్న వీఆర్ఏల రాష్ట్ర అధ్యక్షులు

నవతెలంగాణ-ఆర్మూర్

వివిధ జిల్లాల్లో పనిచేస్తున్న జూనియర్ అసిస్టెంట్లు, రికార్డ్ అసిస్టెంట్లు, వార్డు ఆఫీసర్లను సొంత జిల్లాలకు రప్పించి సమస్యలు పరిష్కరించాలని వీఆర్ఏల రాష్ట్ర అధ్యక్షులు దాసరి వీరన్న కోరారు. ఈ సందర్భంగా శుక్రవారం హైదరాబాదులో శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, మంత్రులు రాజనర్సింహ, పొన్నం ప్రభాకర్‌ను సైతం కలిసి మెమోరండం అందజేసినట్టు వారు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో ఏళ్ల తరబడి నుండి ఉన్న పరిష్కారం కాలేవని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో జిల్లా కో కన్వీనర్లు గున్నం సంతోష్, సాయినాథ్, పృథ్వీరాజ్, సాయన్న తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ కమిషన్ సభ్యులుగా నియమితులైన గడుగు గంగాధర్‌కు సన్మానం



గంగాధర్‌ను సన్మానిస్తున్న కాంగ్రెస్ నాయకలు

నవతెలంగాణ-కంఠేశ్వర్

తెలంగాణ రాష్ట్ర సహకార యూనియన్ హైదరాబాద్ కార్యాలయంలో రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో ఇటీవల వ్యవసాయ కమిషన్ సభ్యులుగా నియమితులైన గడుగు గంగాధర్ ని శుక్రవారం సన్మానించారు. కార్యక్రమంలో బోధన్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు నరేందర్ రెడ్డి, బోధన్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఫర్హాన్ పాల్గొన్నారు.

భీంగల్ మున్సిపల్ చైర్‌పర్సన్ కాంగ్రెస్‌లో చేరిక



నవతెలంగాణ-భీంగల్ రూరల్

భీంగల్ మున్సిపల్ చైర్‌పర్సన్ కన్నె ప్రేమలత సురేందర్ శుక్రవారం హైదరాబాద్‌లో బోధన్ ఎమ్మెల్యే, మాజీ మంత్రివర్యులు సుదర్శన్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. సుదర్శన్ రెడ్డి సురేందర్ కు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ ప్రజా పాలనలో భాగస్వామ్యమై బాల్కొండ నియోజకవర్గంలో ముత్యాల సునీల్ కుమార్ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడానికి కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు మున్సిపల్ చైర్‌పర్సన్ కన్నె ప్రేమలత సురేందర్ తెలిపారు. పరిపాలనలో సునీల్‌కుమార్ అడుగుజాడల్లో నడుస్తానని అన్నారు.

రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు కలిగోట్ విద్యార్థులు



పోటీలకు ఎంపికైన కలిగోట్ విద్యార్థులు

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

మండలంలోని కలిగోట్ ఉన్నత పాఠశాలకు చెందిన పూజ, గంగోత్రి, పూర్వ విద్యార్థి మనీష్, అండర్-17 వాలీబాల్ పోటీలకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులు పురుషోత్తమాచారి తెలిపారు. ఈనెల 28 నుండి 30వరకు పెద్దపల్లి జిల్లాలో జరిగే వాలీబాల్ పోటీలలో పాల్గొంటా రని తెలిపారు. ఈ సందర్భంగా క్రీడాకారులను అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ సువర్ణ, గ్రామ కమిటీ సభ్యులు, వ్యాయామ ఉపాధ్యాయుడు యాదగిరి, ఉపాధ్యాయ బృందం, గ్రామ ప్రజలు అభినందించారు.

ఉపాధి పనులు గుర్తించాలి

- ఎంపీడీవో రాములు నాయక్
- ఉపాధి హామీపై సమీక్ష



మాట్లాడుతున్న ఎంపీడీవో రాములు నాయక్

నవతెలంగాణ-మోపాల్

మండల పరిషత్ కార్యాలయంలో మండల అభివృద్ధి అధికారి రాములు నాయక్ అధ్యక్షతన మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీపై సమీక్షా సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈ సమావేశంలో 2025-2026 సంవత్సరానికి గాను కొత్త పనులను గుర్తించడంలో భాగంగా పర్కులేషన్ ట్యాంక్ (కుంటలు), మిని పర్కులేషన్ ట్యాంక్, వాటర్ హార్వెస్టింగ్ ఫాండ్స్, రైతుల పొలంలో ఫాం ఫాండ్స్, మట్టి రోడ్ల నిర్మాణాలు, హార్టికల్చర్ ప్లాంటేషన్, ఈత వనాలు మొదలగు పనులను గుర్తించే విధంగా చూడాలని ఉపాధి హామీ సిబ్బందికి, ఫీల్డ్ అసిస్టెంట్లకు ఆదేశించారు. ఈ సమావేశంలో ఎంపిడిఓ రాములు, ఏపీవో సునీత, ఇంజనీరింగ్ కన్సల్టెంట్ సాగర్, టెక్నికల్ అసిస్టెంట్లు సాయిబాబు, సరిత, సంపూర్ణ, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు

జీపీ భవనాలను ప్రారంభించిన ఎమ్మెల్యే



జీపి భవనాలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ప్రశాంత్‌రెడ్డి

నవతెలంగాణ-భీంగల్‌రూరల్

మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ సహకారంతో సుదర్శన్ నగర్, సంతోష్ నగర్ తాండలను నూతన గ్రామపంచాయతీగా ఏర్పాటు చేసుకున్నామని మాజీ మంత్రి, ఎమ్మెల్యే ప్రశాంత్‌రెడ్డి అన్నారు. 20 లక్షలతో సంతోష్ నగర్ తండా, సుదర్శన్ నగర్ తండాలో నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాలను ప్రారంభించారు. నియోజకవర్గానికి ఒక బంజారా భవనం కావాలన్న బంజారాల కోరిక మేరకు ఆనాటి ప్రభుత్వం కేసీఆర్ సహకారంతో 50 లక్షలతో భీంగల్‌లో బంజారా భవనాన్ని మంజూరు చేసుకొని గత ప్రభుత్వ హయాంలోనే భవన నిర్మాణం పూర్తి చేసుకున్నామని అన్నారు. బంజారా ఈ భవనానికి కాంపౌండ్ వాల్ కావాలని కోరడంతో ఎమ్మెల్యే సిడిపి నిధుల నుండి 17 లక్షలు మంజూరు చేసి శంకుస్థాపన చేశారు.

రక్తదానం ప్రాణదానంతో సమానం

- ఏసీ పి వెంకటేశ్వర రెడ్డి
- పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా ఓపెన్ హౌస్

నవతెలంగాణ-కంఠేశ్వర్

పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాల్లో భాగంగా (ఫ్లాగ్ డే సందర్భంగా) నిజామాబాద్ ఇంచార్జీ పోలీస్ కమిషనర్ సింధు శర్మ, ఐపియస్. ఆదేశాల మేరకు అదనపు పోలీస్ కమిషనర్ (అడ్మిన్) కోటేశ్వర రావు పోలీస్ పరేడ్ గ్రౌండ్లో ఓపెన్ హౌజ్ కార్యక్రమం నిర్వహించారు. ముందుగా అదనపు పోలీస్ కమిషనర్ (అడ్మిన్) కోటేశ్వర రావు ఓపెన్ హౌజ్ కార్యాక్రామాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో 303 రైఫిల్, ఎస్-ఎల్ఆర్, ఇన్సాస్, ఎకె 47, 9 ఎమ్.ఎమ్ కార్బన్, గ్యాస్ గన్, యాంటి రైడ్ గన్, పిస్టల్, రివాల్వర్, గ్రెనేటు, ఎల్ఎమ్‌జి, బాంబు స్క్వాడ్, డాగ్ స్క్వాడ్, కమ్యూనికేషన్స్ విభాగాల గురించి క్షుణ్ణంగా తెలియజేశారు. కాకతీయ మహిళా కాలేజీ, ప్రభుత్వ మెడికల్ కాలేజీ, నిశిత డిగ్రీ మహిళా కాలేజీ విద్యార్థులకు ఓపెన్ హౌజ్‌లో ఆయుధాల గురించి అవగాహన నిర్వహించారు. కార్యాక్రమంలో అదనపు పోలీస్ కమిషనర్ (ఎఆర్) శంకర్ నాయక్, ఆర్మడ్ రిజర్వు ఏసిపి నాగయ్య, ఫోరెన్సిక్ హెచ్.ఓ.డి నాగమోహన్ రావు, రిజర్వు ఇన్‌స్పెక్టర్స్ సతీష్ కుమార్, శ్రీనివాస్, తిరుపతి, శేఖర్, ఎస్‌బి ఇన్‌స్పెక్టర్ ప్రసాద్, పోలీస్ అసోసియేషన్ అధ్యక్షులు షకీల్ పాషా హాజరయ్యారు.

బోధన్: పోలీసు అమర వీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం బోధన్ రూరల్ సర్కిల్ ఇన్‌సెక్టర్ కార్యాలయం ఆవరణలో పోలీసుల ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగ పోలీసులు, పట్టణ వాసులు ఈ శిబిరంలో రక్తదానం చేశారు. నిజామాబాద్ జిల్లా ఆసుపత్రి బ్లడ్ బ్యాంక్ నేతృత్వంలో డాక్టర్ కావ్య పర్యవేక్షణలో దాతల నుండి రక్తం సేకరించారు. అనంతరం బోధన్ ఏసీపీ శ్రీనివాస్ మాట్లాడుతూ.. రక్తదానం చేస్తే అత్యవసర సమయంలో ఒకరి ప్రాణాలు కాపాడవచ్చని అన్నారు. కావున ప్రతి ఒకరు రక్తదానం చేయడానికి ముందుకు రావాలని సూచించారు. కార్యాక్రమంలో బోధన్ వ్యాపార వేత్తలు ప్రదీప్ గుప్తా, పురుషోత్తం, గోపాల్, బోధన్ పట్టణ సిఐ వెంకట నారాయణ, ఎస్సైలు మచ్చేందర్ రెడ్డి, వంశీకృష్ణ, ఈ. సాయన్న, రుద్రూర్ ఎస్సై సాయన్న, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



కంఠేశ్వర్ : ఆయుధాలపై అవగాహన కల్పిస్తున్న పోలీసులు

ఎడపల్లి: పోలీస్ అమరవీరుల దినోత్సవంలో భాగంలో బోధన్ పట్టణంలో ఏర్పాటుచేసిన మెగా రక్తదాన శిబిరంలో పాల్గొన్న ఎడపల్లి ఎస్సై వంశీకృష్ణారెడ్డి, ఎడపల్లి పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్మూర్: రక్తదానం చేయడం మరొకరికి పునర్జన్మ ఇవ్వడమేనని అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ వెంకటేశ్వర్ రెడ్డి అన్నారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలు పెర్కిట్‌ఎం ఆర్ గార్డెన్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడుతూ.. విధి నిర్వహణలో అమరులైన పోలీసులను గుర్తు చేసుకుంటూ వారం రోజులపాటు వివిధ కార్యక్రమాలు చేపడు తున్నట్టు తెలిపారు. ప్రపంచంలోనే ఇండి యాలోనే రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నావని వారికి అత్యవసరంగా రక్తం అవసరం ఉంటుందని అన్నారు. ఇందుకోసం రక్తదానం చేయడం అభినందనీయమని అన్నారు. స్టేషన్ హౌస్ ఆఫీసర్ రవికుమార్ మాట్లాడుతూ . రక్తదానం చేయడంవల్ల ఆపదలో ఉన్న మరొకరి ప్రాణాలు కాపాడవచ్చు అన్నారు. కార్యక్రమంలో భీమ్‌గల్, బాల్కొండ సిఐలు, రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు, మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ మున్న ,కౌన్సిలర్ కొంతం మురళి ,పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

డిచ్‌పల్లి: మండలకేంద్రంలోని తెలంగాణ ప్రత్యేక పోలీస్ 7వ బెటాలియన్‌లో బెటాలియన్ ఇంచార్జీ కమాండెంట్ యంఐ సురేష్ ఆధ్వర్యంలో పోలీస్ ఫ్లాగ్ డి-2024" (పోలీస్ అమరవీరుల వారోత్సవాలు) లో భాగంగా బెటాలియన్ చుట్టుపక్కల ఉన్న హైస్కూల్స్ పిల్లలకు అనుభవం కలిగిన సిబ్బందితో ఆయుధాలపైన అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అసిస్టెంట్ కమాండెంట్ కె.పి సత్యనారయణ, ఆర్ఐలు పి. వేంకటేశ్వర్లు బి. శ్యాంరావు, బి. వసంత్ రావు, ఆర్ఎస్ఐలు సిబ్బంది పాల్గొన్నారు.



బోధన్: రక్తదాన శిబిరంలో పాల్గొన్న స్టేషన్ హౌస్ ఆఫీసర్ రవికుమార్



ఆర్మూర్‌లో..

మద్దతు ధర కోసమే కొనుగోలు కేంద్రాలు

- కమ్మర్‌పల్లి ఏఎంసీ చైర్మన్ పాలెపు నర్సయ్య
- ఐకెపి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభం
- పిప్రిలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

రాష్ట్ర ప్రభుత్వం రైతులకు మద్దతు అందించే ఉద్దేశంతోనే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రతి ఒక్క రైతు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని కమ్మర్‌పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పాలెపు నర్సయ్య అన్నారు. శుక్రవారం మండలంలోని అమీర్ నగర్, ఇనాయత్ నగర్, కొత్తచెరువు తండా, కోనాపూర్ గ్రామాలలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వారి ధాన్యం కొనుగోలు కేంద్రాలను కమ్మర్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పాలెపు నరసయ్య, వైస్ చైర్మన్ సుంకేట బుచ్చన్న లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఏ గ్రేడ్ ధాన్యానికి రూ.2320, బి గ్రేడ్ ధాన్యానికి రూ.2300 చెల్లించడం జరుగుతుందన్నారు. ఐకెపి ఎపిఎం కుంట గంగాధర్ మాట్లాడుతూ.. నేటి నుంచి ఐకెపి సెంటర్లకు వారి ధాన్యం తెచ్చి ఆరబెట్టుకునే రైతుల పేర్లు నమోదు చేసుకోవడం జరుగుతుందని తెలిపారు. గన్ని సంచులు కూడా అందుబాటులో ఉంచడం జరుగుతుందని అన్నారు. రెండు రోజుల్లో కొనుగోలు ప్రక్రియ పూర్తిస్థాయిలో కొనసాగుతుందని వెల్లడించారు. కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మలావత్ ప్రకాష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు జైడి లతా శ్రీనివాస్, రాములు, కోనాపూర్ సొసైటీ మాజీ చైర్మన్ చిన్నోళ్ళ రెడ్డి, కోన సముందర్ సొసైటీ వైస్ చైర్మన్ ఆకుల రాజన్న, మాజీ సర్పంచ్ పుప్పాల గంగాధర్, ఐకెపి సీసీలు వర్ధం శ్రీనివాస్, పీరీయా, రైతులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.



కమ్మర్‌పల్లి: కొనుగోలు కేంద్రం ప్రారంభించిన్న ఏఎంపీ చైర్మన్



ఆర్మూర్ మండలంలో..

ఆర్మూర్: మండలంలోని పిప్రి సొసైటీ పరిధిలోని పిప్రి, అందాపూర్, మగ్గిడి, గ్రామాలలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని చైర్మన్ సోమ హేమంత్ రెడ్డి శుక్రవారం ప్రారంభించారు. కార్యక్రమంలో కోపరేటివ్ వైస్ చైర్మన్ గుండా లింగన్న ఏఈవో నిషికాంత్, మాజీ ఎంపీటీసీ సురేష్, డైరెక్టర్లు ఇజాఫ్ మహేష్, సంతోష్, గంగాధర్, దేవారెడ్డి, రాజు, గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు, సిఈవో హన్మాండ్లు, సొసైటీ సిబ్బంది పాల్గొన్నారు.

వరి, సోయా కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలి

- ఎన్నికలవాగ్దానాలు అమలు చేయాలి : ఏఐపీకేఎస్
- తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

వరి ధాన్యం, సోయా కొనుగోలు కేంద్రాలను యుద్ధ ప్రాతిపదికన ప్రారంభించాలని... కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం (ఏఐపీకేఎస్) ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేశారు. ఈ సందర్భంగా అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం జిల్లా అధ్యక్షులు సారా సురేష్ మాట్లాడుతూ.. మండలంలో సోయా కొనుగోలు కేంద్రాలు లేక వాతావరణం ఎప్పుడు ఎలా మారుతుందో తెలియక రైతులు ఆందోళన చెందుతున్నారన్నారు. ఎకరానికి ఆరు క్వింటాళ్ల సోయా ధాన్యాన్ని మాత్రమే సేకరిస్తామని ప్రభుత్వం ప్రకటించడం సరైంది కాదన్నారు. అంత కంటే అధికంగా పండిన సోయాను రైతులు దళారులకు అమ్ముకునే పరిస్థితిని ప్రభుత్వం కల్పిస్తుందని, ఇది ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. ఎకరాన 10 క్వింటాళ్ల వరకు సోయాను ప్రభుత్వం కొనుగోలు కేంద్రాల ద్వారా కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. కొద్ది రోజుల్లో వరి కోతకొస్తుందని ముందే కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి సిద్ధంగా ఉంచాలని డిమాండ్ చేశారు. అక్టోబర్ మొదటి వారంలోనే రాష్ట్రంలో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటనలు గుప్పించిందే తప్ప ఆచరణలో చూపించలేదన్నారు. నిజామాబాద్ జిల్లాలో కేవలం 100కు పైగా మాత్రమే కొనుగోలు కేంద్రాలను అట్టహాసంగా ప్రారంభించి చేతులు దులుపుకుందన్నారు. అందులోనూ గన్ని సంచులు, రవాణా సౌకర్యం, హమాలీల కొరత కొట్టొచ్చినట్టుగా ఉందని విమర్శించారు. కొనుగోలు కేంద్రాల నిర్వహకులకు రైస్ మిల్ అలాట్మెంట్ కూడా చేయకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి అద్దం పడుతుందని గుర్తు చేశారు. మొక్కజొన్నను ఎంఎస్పి ధర కన్నా తక్కువ ధరకు ప్రైవేట్ వ్యాపారులు తరుగు తీసుకొని కొనుగోలు చేస్తున్నారని తెలిపారు. ముందస్తుగా పసుపు క్వింటాలుకు రూ.15వేల ధర నిర్ణయించాలని డిమాండ్ చేశారు. ఎర్ర జొన్నల వ్యాపారులు సిండికేట్ అవతారం ఎత్తి బైబ్యాక్ ఒప్పందాలతో ధర తగ్గితే అదే ధర ఇస్తామని ఒప్పందంలో అంశాన్ని చేర్చకుండా వ్యవసాయ శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. పెరిగిన ధరలను అమలు చేస్తామని హామీ ఉంటే సరిపోతుందని, తరుగు లేకుండా ఒప్పందంలో ఉండాలని అన్నారు. స్వామినాథన్ కమిషన్ సిఫారసులకు అనుగుణంగా పంటలకు మద్దతు ధర చట్టాన్ని పార్లమెంట్‌లో చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తహసిల్దార్ కార్యాలయ సిబ్బందికి అందజేశారు. కార్యక్రమంలో అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం మండల అధ్యక్షులు ఉట్నూర్ బాలయ్య, కార్యదర్శి బి. అశోక్, నాయకులు ఊట్నూరి అశోక్, బాలకిషన్, రాజేశ్వర్, టి.బాలయ్య, నడిపన్న, తదితరులు పాల్గొన్నారు.



ధర్నా నిర్వహిస్తున్న ఏఐపీకేఎస్ నాయకులు

రోడ్లపై వడ్లుపోయకుండా రైతులకు అవగాహన కల్పించండి

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

మండలంలోని బాలనగర్ హైవే రోడ్డు సర్వీస్ రోడ్డులో వడ్లు పోయడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని ఇందల్వాయి టోల్ ప్లాజా సిబ్బంది రైతులకు అవగాహన కల్పించాలని బాలనగర్ కారోబార్ శేఖర్ శుక్రవారం తెలిపారు. రెండు రోజుల క్రితం సాయి రెడ్డి అనే వ్యక్తి వడ్లలో స్లిప్ అయి పడ్డాడని, బాల్ నగర్‌కు చెందిన బోదాస్ నర్సయ్యకు బైక్ యాక్సిడెంట్ అయిందని తెలిపారు.

మధ్యాహ్న భోజన నిర్వాకురాలిని మార్చాలని వినతి

నవతెలంగాణ-ఆర్మూర్

పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన ఏజెన్సీ నిర్వాకురాలిని మార్చాలని తల్లిదండ్రులు కోరారు. శుక్రవారం పాఠశాలలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుతం పని చేస్తున్న ఏజెన్సీ నిర్వాకురాలు రోజువారి మెనూ ప్రకారం వంట చేయడం లేదని అన్నారు. మధ్యాహ్న భోజనంలో పురుగులు, వెంట్రుకలు వస్తున్నాయని తెలిపారు. కోడిగుడ్లు, రాగి జావా పెట్టడలేదని, ఉపాధ్యాయులపై దురుసుగా ప్రవర్తిస్తుందని ఆరోపించారు. వంట సరిగా చేయమని అడిగితే దురుసుగా ప్రవర్తిస్తుందని అన్నారు. దీంతో తల్లిదండ్రుల సమావేశాన్ని నిర్వహించి మధ్యాహ్న భోజన ఏజెన్సీని మార్చాలని తీర్మానించినట్టు తెలిపారు. ఈ సందర్భంగా మధ్యాహ్న భోజన ఏజెన్సీని మార్చాలని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వనజ, తహసీల్దార్, మండల విద్యాధికారి, మున్సిపల్ కమిషనర్లకు సైతం వినతి పత్రాలు అందజేసినట్టు వారు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థినుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

'గల్ఫ్ నిధి ద్వారా ఆదుకోండి'

- కుటుంబీకుల వేడుకోలు
- ప్రమాదంతో రెండు కాళ్లుతొలగింపు



నవతెలంగాణ-మోపాల్

మండలంలోని ఒడ్డెర కాలనీకి చెందిన కొమ్రే నర్సింలు (35) వయసు అప్పు చేసి బతుకుతెరువు కోసం దుబాయ్ కి వెళ్లాడు. అక్కడ తక్కువ జీతానికి పని దొరికినా కూడా ఎంతో కష్టమైనా చేశాడు. కానీ విధి వెక్కిరించింది. యాక్సిడెంట్ కావడంతో రెండు కాళ్ళను తీసివేశారు. కుటుంబం రోడ్డున పడింది. ఆయన ఆస్పత్రి ఖర్చులు దుబాయ్‌లో తాను పనిచేసిన కంపెనీ కొంతవరకు భరించింది. కానీ తిరిగి స్వదేశానికి వచ్చేటప్పుడు తాను పనిచేసిన కంపెనీ ఎటువంటి నష్టపరిహారం చెల్లించలేదు. ట్రీట్మెంట్‌కోసం గల్ఫ్ నిధి ద్వారా ప్రభుత్వం ఆర్థిక సహాయం చేయాలని కుటుంబ సభ్యులు కోరుకుంటున్నారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే కానీ రాష్ట్ర ప్రభుత్వం కానీ ఆయనపై దయ చూపాలని స్థానికులు కోరుతున్నారు.

గర్భస్థ శిశువు మృతికి కారకులపై చర్యలు తీసుకోవాలి

- పిడిఎస్‌యు జిల్లా అధ్యక్షులు ఎం నరేందర్

నవతెలంగాణ-ఆర్మూర్

గర్భస్థ శిశువు మరణానికి కారణమైన డాక్టర్ గీతపై చర్యలు తీసుకోవాలని పిడిఎస్‌యు జిల్లా అధ్యక్షుడు ఎం.నరేందర్ అన్నారు. ప్రగతిశీల విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం ప్రభుత్వ హాస్పిటల్ సూపరింటెంట్ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సిరికొండ మండలానికి చెందిన మంజుల అనే పేషంట్ ప్రభుత్వ ఆసుపత్రికి చికిత్స కోసం వచ్చిందన్నారు. గత నెల 20న డాక్టర్ సూచన మేరకు స్కానింగ్ తీయించుకొని వచ్చినట్టు తెలిపారు. ఈ నెల మూడవ తేదీన డాక్టర్ గీత దగ్గరికి వారు వచ్చారని అన్నారు కానీ స్కానింగ్ రిపోర్టులో శిశువు మరణించిందని తేలిందని చెప్పారు. డాక్టర్ నిర్లక్ష్యం చేస్తూ పేషెంట్ల పట్ల రోగుల పట్ల అసభ్యంగా మాట్లాడుతూ స్కానింగ్ రిపోర్ట్ చూస్తూ డాక్టర్ మీరా నేనా ట్రీట్మెంట్ చేయాల్సింది నేనే కదా అనే అహంకారంతో పేషంట్‌పై దురుసుగా ప్రవర్తించారని ఎఅన్నారు. డాక్టర్ సూచన మేరకు వారం రోజుల తర్వాత వస్తామని తిరిగి ఇంటికి వెళ్లారని అన్నారు తర్వాత రోజు గర్భిణికి తీవ్ర నొప్పులు వస్తున్నాయని స్థానిక డాక్టర్‌కు చూపిస్తే డాక్టర్ శిశువు మరణించిందని, రెండు రోజులు గడుస్తుందని చెప్పారన్నారు. హటావుటిన గర్భిణీ స్త్రీని ప్రభుత్వ దవాఖాన డాక్టర్ దగ్గరికి తీసుకొచ్చారన్నారు. స్కానింగ్ రిపోర్ట్ లో శిశువు మరణించిందని ఉండగా బతికే ఉందని ఏ విధంగా పరిశీలిన చేశారని వారు అడిగారన్నారు. డాక్టర్ పొంతనలేని సమాధానాలు చెపుతూ చనిపోతే ఎవరు బాధ్యులు అనే పద్ధతిలో మళ్ళీ దురుచుగా మాట్లాడుతూ.. మీరు ఇక్కడ నుండి వెళ్లిపోవాలని బంధువులతో చెప్పారని, జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లాలని ఆమె సూచించారని అన్నారు. ప్రభుత్వ హాస్పిటల్ డాక్టర్ హైదరాబాద్ తీసుకువెళ్లాలని తాము ఏమి చేయలేమని చేతులెత్తేస్తారని తెలిపారు. అప్పటికే మూడు రోజులు గడిచి గర్భిణీ స్త్రీ నొప్పులతో బాధపడుతున్న సమయంలో కుటుంబీకులు ప్రైవేట్ హాస్పిటల్లో చికిత్స కోసం తీసుకెళ్లారని అన్నారు. అక్కడ డాక్టర్లు బతికిస్తామని హామీ ఇవ్వలేమని చెప్పారని తెలిపారు. దీనిపై అధికారులు స్పందించి విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని ఆమెకు జరిగిన నష్టాన్ని పరిహారంగా డాక్టర్ ద్వారానే చెల్లించాలని వారు కోరారు. కార్యక్రమంలో ఏరియా ప్రధాన కార్యదర్శి డి.నిఖిల్, హ్యూమన్ రైట్స్ జిల్లా అధ్యక్షులు, నాయకులు మనోజ్, సిద్దు, గర్భిణి బర్త గంగాధర్, బంధువులు సంతోష్, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

మూసి బాధితులకు అండగా నిలుస్తాం

- స్థానిక ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి

నవతెలంగాణ-ఆర్మూర్

మూసి బాధితులకు అండగా నిలుస్తామని స్థానిక ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి అన్నారు. ఇందిరా పార్క్ ధర్నా చౌక్ వద్ద శుక్రవారం నిర్వహించిన మహాధర్నా కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, వివిధ నియోజకవర్గాల ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.

ఫ్రైడే.. డ్రైడేగా పాటించాలి



పరిసరాల పరిశుభ్రతపై వివరిస్తున్న అధికారులు

నవతెలంగాణ-బీబీపేట్

ఫ్రైడేను డ్రై డేగా పాటించి పరిసరాల పరిశుభ్రతకు చర్యలు చేసుకోవాలని, పర్యావరణం పెంపొందించుకోడానికి మొక్కలకు నీళ్లు పోసి సంరక్షణ చర్యలు చేపట్టాలని ప్రత్యేకాధికారి సతీష్ యాదవ్ సూచించారు. మహమ్మదాపూర్‌లో గ్రామం శుక్రవారం పర్యటించారు. ప్రైమరీ స్కూల్‌ను సందర్శించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పూర్ణ చంద్రో దయకుమార్, పంచాయతీ సెక్రెటరీ గంగుబాయి, ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీనివాస్ రెడ్డి, ఆశా వర్కర్లు, అంగన్వాడి టీచర్లు, ఐకెపి సభ్యులు పాల్గొన్నారు.

బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు సన్మానం



నవతెలంగాణ-ఎల్లారెడ్డి

ఎల్లారెడ్డి మండల పరిధిలోని మల్లయ్యపల్లి గ్రామ ప్రాథమిక పాఠశాలలో విధులు నిర్వహించి బదిలీపై వెళుతున్న ఉపాధ్యాయులు ప్రవీణ్, గులాం షాకీర్‌లను శుక్రవారం నాడు పాఠశాల ఆవరణలో పూలమాలలు వేసి శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఇప్పటివరకు పాఠశాలలో వారు అందించిన సేవలను గుర్తు చేస్తూ కొనియాడారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ ఎల్లయ్య, గ్రామ కార్యదర్శి రాజు, కారోబార్ రాజశేఖర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు విశ్వనాథం, సహోపాధ్యాయులు సంతోష్, గ్రామస్తులు వెంకటేశం, దత్తు తదితరులు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ కలెక్షన్ యూనిట్ ఏర్పాటు



మాట్లాడుతున్న ఎంపీఓ మలహరి

నవతెలంగాణ-లింగంపేట్

లింగంపేట్ మండలంలోని మంబోజిపేట గ్రామంలో శుక్రవారం ప్లాస్టిక్ సేకరణ యూనిట్ ఏర్పాటు చేసినట్టు ఎంపీఓ మలహరి తెలిపారు. గ్రామంలో ప్లాస్టిక్ వినియోగం దారులు చెత్తబుట్టిలో వేయాలన్నారు. ప్లాస్టిక్ రహిత గ్రామంగా మంబోజిపేటను ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమం పంచాయతీ కార్యదర్శి పవన్ కుమార్, కారోబార్ గోవిందరావు తదితరులు పాల్గొన్నారు.

ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక

నవతెలంగాణ-పిట్లం

మండల కేంద్రంలోని ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు సభ్యులు తెలిపారు. ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ అధ్యక్షుడిగా కుమ్మరి హనుమంతరావు, ప్రధాన కార్యదర్శులు బత్తిని సురేందర్, ఉపాధ్యక్షులుగా కుమ్మరి యాదగిరి, మంగలి రాజు, క్యాషియర్ గా నీలకంఠ సిద్ధార్థ, జాయింట్ సెక్రెటరీగా నీల కంటి నందు, సలహాదారులుగా నీలేస్, దయానంద్, బొడ్ల రాజు, కొండరాజు, దేవాల నరేష్‌ను ఎన్నుకున్నట్లు తెలిపారు. కాగా కార్యవర్గ కాల పరిమితి ఒక సంవత్సరం పాటు కొనసాగుతారని వెల్లడించారు. అనంతరం నూతన అధ్యక్షులు కుమ్మరి హనుమంతరావు మాట్లాడుతూ ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ పెద్దలు, గత పాలకవర్గ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయ భవనం మంజూరుకు వినతి



వినతిపత్రం అందజేస్తున్న మాజీ జడ్పిటిసి

నవతెలంగాణ-భిక్కనూర్

నాగిరెడ్డిపేట్ మండలంలో నూతన గ్రంథాలయ భవనాన్ని మంజూరు చేయాలని మాజీ జడ్పిటిసి మనోహర్‌రెడ్డి గ్రంథాలయ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డికి శుక్రవారం వినతి పత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మండల పరిధిలో 27 గ్రామ పంచాయతీలు ఉన్నాయని, నిరుద్యోగులు, యువతి యువకులు, విశ్రాంత ఉద్యోగులు, నిరుపేద కుటుంబాలకు చెందిన విద్యార్థులు పోటీ పరీక్షలకు అవసరమయ్యే పుస్తకాలను, గ్రంథాలయ భవనాన్ని ఏర్పాటు చేయాలని వినతి పత్రంలో తెలియజేసినట్టు తెలిపారు. అనంతరం గ్రంథాలయ చైర్మన్ సానుకూలంగా స్పందించి గ్రంథాలయ భవనం సమస్య పరిష్కారం అయ్యే విధంగా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.

రాష్ట్రస్థాయి ఆర్చరి పోటీలకు జడ్పీహెచ్ఎస్ విద్యార్థి ఎంపిక



ఎంపికైన విద్యార్థి అనుదీప్

నవతెలంగాణ-భిక్కనూర్

రాష్ట్రస్థాయి అర్చరి పోటీలకు మండల కేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలకు చెందిన పదో తరగతి విద్యార్థి అనుదీప్ ఎంపికైనట్లు నోడల్ అధికారి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనాథ్ తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ ఈనెల 23, 24 తేదీలలో నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని రాజారాం స్టేడియంలో నిర్వహించిన అర్చరి పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి బంగారు పతకం సాధించాడని, నవంబర్ ఒకటవ తేదీ నుండి వరంగల్ జిల్లా తొర్రూరులో నిర్వహించే రాష్ట్రస్థాయి పోటీలలో ఉమ్మడి నిజామాబాద్ జిల్లాకు అనుదీప్ ప్రాతినిథ్యం వహిస్తాడని తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థి అనుదీప్ ను నోడల్ అధికారి శ్రీనాథ్, పాఠశాల పిడి నరసింహారెడ్డి, ఉపాధ్యాయులు అభినందించారు.

ఊర్లో లేని నిఘా.. పొలాల్లో

చోరీలకు కళ్లెం వేసేందుకు

- పొలాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకున్న రైతు



స్తంభానికి సీసీ కెమెరా బిగింపు.. ఫుటేజీలో కనిపిస్తున్న పంటలు

నవతెలంగాణ-పెద్దకొడప్‌గల్

వ్యవసాయ బావులు, పొలాల వద్ద బోరు మోటార్లను, వైర్ల దొంగతనాలు పెరుగుతున్నాయి. ఇలా ఎత్తుకెల్లడం వల్ల రైతులు ఇబ్బందులకు గురవుతున్నారు. దొంగల బెడద నుండి విసుగు చెందిన కొందరు రైతులు వినూత్న ఆలోచన చేశారు. ఏకంగా తమ పంటపొలాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకున్నారు. పెద్దకొడప్‌గల్ మండలంలోని కాస్లాబాద్ రాజేశ్వర్ దేశాయ్ దొంగలను పట్టుకునేందుకు సోలార్ సిస్టంతో సీసీ కెమెరాలు వ్యవసాయ పొలాల వద్ద ఏర్పాటు చేసుకున్నారు. అవి నిరంతరం పొలం సరిహద్దులోకి ఎవరు వస్తున్నారు అని ఎప్పటికప్పుడు ఫోన్లోనే చూసే విధంగా ఏర్పాటు చేసుకున్నాడు. ఈ మధ్య కాలంలో రాత్రిపూట దొంగలు మోటార్లను, కేబుల్‌లను దొంగతనంగా ఎత్తుకెళుతూ రైతులను ఇబ్బందికి గురి చేస్తున్నా రు. ఈ నేపథ్యంలో సోలార్ సిస్టంతో పొలాల వద్ద సీసీ కెమెరాలతో నిఘా నేత్రాలను ఏర్పాటు చేసుకున్నారు. ఎలాగైనా దొంగలను పట్టుకోవాలనే సంకల్పంతో సుమారు 20 వేల రూపాయలతో సోలార్ సిస్టంతో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకున్నానని తెలిపారు. సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి నుండి రాత్రి సమయంలో పొలం వద్దకి ఎవరు రావడంలేదని వారి తెలిపారు. కాగా మండల కేంద్రంలో మాత్రం ప్రధాన రహదారిలో ఉన్నటువంటి సీసీ కెమెరాలు మాత్రం పనిచేయడం లేదు. ఇప్పటికైనా పోలీసు అధికారులు స్పందించి మండల కేంద్రంలోని సీసీ కెమెరాలు బాగు చేయించి రాత్రి సమయంలో నిఘాను పెంచాల్సిందిగా మండలంలోని ప్రజలు కోరుకుంటున్నారు.

బీసీ కుల వృత్తుదారులందరికీ

రుణాలు మంజూరు చేయాలి

- చేతి వృత్తిదారుల సమన్వయ కమిటీ జిల్లా కన్వీనర్ వెంకట్‌గౌడ్



మాట్లాడుతున్న జిల్లా కన్వీనర్ వెంకట్‌గౌడ్

నవతెలంగాణ-కామారెడ్డి

బీసీలలో కులవృత్తులు చేసుకునే వారందరికీ రుణాలు మంజూరు చేయాలని చేతి వృత్తిదారుల సమన్వయ కమిటీ జిల్లా కన్వీనర్ వెంకట్‌గౌడ్ డిమాండ్ చేశారు. శుక్రవారం బీసీ కార్పొరేషన్ అధికారిని కలిసి వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జిల్లాలో బీసీ చేతి వృత్తిదారులు జిల్లా జనాభాలో సగం మందికి పైగా ఉన్నారని అలాంటివారు ఈరోజు వృత్తులు కోల్పోయి వీధిన పడ్డ పరిస్థితి ఉందన్నారు. చేతివృత్తిదారులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కాపాడాలని డిమాండ్ చేశారు. చేతి వృత్తిదారులకు అందరికీ అర్హులైన వారందరికీ మూడెకరాల భూమిని ఇవ్వాలని, ప్రతి వృత్తి దారుడికి 5000 రూపాయల పెన్షన్ ఇవ్వాలన్నారు. వృత్తి రక్షణ కోసం ఐదు లక్షల రూపాయలు వడ్డీ లేని రుణాలు ఇవ్వాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ఈ సమస్యలపై భవిష్యత్తులో జిల్లా వ్యాప్తంగా ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన విశ్వకర్మ పథకాన్ని దరఖాస్తులు చేసుకోమని చెప్పారు తప్ప రుణాలు మంజూరు చేయలేదని, ఇంకా అనేకమంది లబ్ధిదారులు ఉన్నారని వారందరినీ న్యాయం జరిగే విధంగా చేయాలని, ట్రైనింగ్ అయిన వారందరికీ రుణాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ కులాలు 26 కులాలు నాయకులు పాల్గొన్నారు. బీసీ సంఘం నాయకులు శివరాం, విట్టల్, రాజయ్య, మైనుద్దీన్, లక్ష్మణ్ ,రమేష్, శ్రీనివాస్, నాగరాజు, రాజు తదితరులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రంలోనే విక్రయించాలి



కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న అడిషనల్ డీఆర్‌డీవో మురళికృష్ణ

నవతెలంగాణ-గాంధారి

రైతులుతమ ధాన్యాన్ని కొనుగోలు కేంద్రంలోనే విక్రయించుకోవాలని అడిషనల్ డిఆర్‌డిఓ మురళీకృష్ణ సూచించారు. శుక్రవారం గాంధారి మండలం కరక్‌వాడీ గ్రామంలో ఐకెపి మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. వరికి ప్రభుత్వం మంచి గిట్టుబాటు ధర ఇస్తుందని అన్నారు. దళారులను నమ్మి మోసపోవద్దని రైతులకు కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెటింగ్ డిపిఎం రమేష్ బాబు మాట్లాడుతూ సన్న రకం వడ్లకు ప్రభుత్వము 500 చొప్పున బోనస్ ఇస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం గంగరాజు, గ్రామ సంఘం అధ్యక్షురాలు సాయవ్వ, సిసి భూమయ్య, రైతులు మహిళా సంఘాల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

సీతాయిపల్లిలో

అనంతరం సీతాయిపల్లిలో ఐకెపి మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటైన వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. అధికారుల వెంట మండల వ్యవసాయ అధికారి రాజలింగం, ఏఎంసి డైరెక్టర్ సంఘని బాబా సీసీలు రాజయ్య, కాంతి రెడ్డి, వివో ఐకెపి వివో ఏ పఠాన్ గౌస్ ఖాన్, కార్యదర్శి వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

కేంద్రం ప్రారంభించి తూకం మరిచారు

- బీఆర్ఎస్ నాయకుల విమర్శ



ఆరబెట్టిన ధాన్యం పరిశీలిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

నవతెలంగాణ-సదాశివనగర్

కామారెడ్డి జిల్లా సదాశివనగర్ మండలంలోని వడ్ల కొనుగోలు కేంద్రాలు తూకం వేయక వేలవెలబోతున్నాయని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కొనుగోలు కేంద్రాలను శుక్రవార బీఆర్ఎస్ నాయకులు పరిశీలించి మాట్లాడారు. జిల్లా యంత్రాంగం కాంగ్రెస్ ప్రభుత్వం ఆదరబాదరగా గత వారం రోజుల క్రితం కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తున్నట్లు కొబ్బరికాయలు కొట్టి ఫోటోలు దిగారని, అయినప్పటికీ ఇంతవరకు ఎక్కడ కూడా వడ్లను తరలించకపోగా కనీసం తూకం కూడా వేయడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పాలిట శాపంగా మారిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. వరి కోసి వడ్లను సెంటర్‌కు తరలించి పది రోజులు అయినప్పటికీ కొనుగోలు చేయకపోగా మరోవైపు అకాల వర్షాలు వచ్చే అవకాశం ఉండడంతో రైతులు భయాందోళన గురవుతున్నట్టు తెలిపారు. ఇప్పటికైనా జిల్లా యంత్రాంగం ప్రభుత్వ పెద్దలు వడ్లను వెంటనే కొనుగోలు చేయాలని నాయకులు డిమాండ్ చేశారు. వడ్లను తూకం వేయకపోతే పెద్దఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో స్థానిక సింగిల్ విండో చైర్మన్ కమలాకర్ రావు, సదాశివనగర్ మాజీ సర్పంచ్ బద్దం శ్రీనివాస్ రెడ్డి, జిల్లా బీసీ నాయకుడు కలాలి సాయ గౌడ్, నాయకులు వంకాయల రవి లింబాద్రి నాయక్, గంగాధర్, రైతులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

రెడ్డికులస్తులకు కార్పొరేషన్ ఏర్పాటు చేయలి



సంఘం మండల అధ్యక్షుడిని సన్మానిస్తున్న సభ్యులు

నవతెలంగాణ-భిక్కనూర్

రెడ్డి సంఘ సభ్యులు ఐకమత్యంతో ముందుకెళ్లాలని మండల రెడ్డి సంఘ అధ్యక్షులు నాగన్నగారి నరేందర్ రెడ్డి తెలిపారు. శుక్రవారం మండలంలోని కంచర్ల గ్రామ రెడ్డి సంఘ సభ్యులు మండల రెడ్డి సంఘ సభ్యులను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ రెడ్డిలలో చాలామంది పేదరికంతో బాధపడుతున్నారని, వారిని ఆదుకునేందుకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసేందుకు పార్టీలకు అతీతంగా ఐకమత్యంగా పోరాటం చేయాలన్నారు. అలాగే మండలంలో ఉన్న నిరుపేద రెడ్డి సంఘ సభ్యులను గుర్తించి వారిని ఆదుకునేందుకు తమ వంతుగా కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సంఘ మండల ఉపాధ్యక్షుడు బాపురెడ్డి, కంచర్ల గ్రామ రెడ్డి సంఘ అధ్యక్షుడు చంద్ర రెడ్డి, తాజా మాజీ ఎంపీటీసీ మోహన్ రెడ్డి, రామచందర్ రెడ్డి, స్వామి రెడ్డి, బాపురెడ్డి, మల్లారెడ్డి, రాజిరెడ్డి, మహిపాల్ రెడ్డి, కంచర్ల రెడ్డి సంఘ సభ్యులు పాల్గొన్నారు.

కులగణనపై అవగాహన



అవగాహన కల్పిస్తున్న డిప్యూటీ స్టాటికల్ అధికారి

నవతెలంగాణ-లింగంపేట్

గ్రామ పంచాయతీల వారిగా త్వరలో చేపట్టబోయే కులగణనపై గురువారం మండల పరిషత్ కార్యాలయంలో డిప్యూటీ స్టాటికల్ అధికారి శివకుమార్ కార్యదర్శులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయతీల వారీగా సంబంధిత కార్యదర్శులు బ్లాకులుగా ఏర్పాటు చేసుకొని ప్రతి బ్లాకు 150 కుటుంబాలకు సంబంధించిన కులగణ చేపట్టాలన్నారు. మండలంలోని ప్రతి గ్రామపంచాయతీలో ఏ ఒక్క కుటుంబాన్ని వదలకుండా కులగణన చేపట్టాలని సూచించారు. అదేవిధంగా ప్రతి బ్లాక్‌కు ఒక ఎనిమినేటర్, సూపర్‌వైజర్‌ను ఏర్పాటు చేస్తామన్నారు. అందుకు తగ్గట్టుప్రణాళిక వేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నరేష్, ఎంపీ ఓ మలహరి గ్రామపంచాయతీ కార్యదర్శులు ఉన్నారు.

డబుల్ బెడ్ రూం ఇల్లు మంజూరుచేస్తాం



కూలిన ఇల్లును పరిశీలిస్తున్న నాయకులు

నవతెలంగాణ-ఎల్లారెడ్డి

ఎల్లారెడ్డి మండల పరిధిలోని భిక్కనూరు గ్రామానికి చెందిన రహీమా బేగం ఇల్లు కూలిపోయిన విషయం తెలుసుకొని శుక్రవారం కాంగ్రెస్ పార్టీ ఎల్లారెడ్డి మండల అధ్యక్షులు కురుమ సాయిబాబా పరిశీలించారు. ఎమ్మెల్యే మదన్మోహన్ రావు దృష్టికి తీసుకెళ్లారు. వారి పరిస్థితి తెలుసుకున్న ఎమ్మెల్యే ఆర్థిక సహాయం అందించాలని ఆదేశించడంతో ఎమ్మెల్యే ఆదేశం మేరకు బాధ్యత కుటుంబానికి సాయిబాబా ఆర్థిక సహాయం అందించారు. ప్రభుత్వం నుండి డబల్ బెడ్ రూమ్ ఇల్లు మంజూరు చేసే విధంగా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం అదే గ్రామంలో కురుమ గోపాల్ ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన విషయం తెలుసుకొని వారి ఇంటికి వెళ్లి అతన్ని పరామర్శించి, ఆర్థిక సహాయం అందించి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల మహిళా అధ్యక్షురాలు వాసవి గౌడ్, సీనియర్ నాయకులు సంజీవరెడ్డి, భిక్కనూరు గ్రామ అధ్యక్షులు మహేష్ తదితరులు పాల్గొన్నారు.

ఏటీసీలలో అడ్మిషన్లు వేగవంతం చేయాలి

- కార్మిక, ఉపాధికల్పన, శిక్షణ శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి సంజయ్

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

మెరుగైన ఉద్యోగ, ఉపాధి అవకాశాలకు ఊతమందించే అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్ల(ఏటీసీ)ను విద్యార్థులు, యువతీ, యువకులు పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకునేందుకు వీలుగా నూతన కోర్సులలో ప్రవేశాల ప్రక్రియను వేగవంతం చేయాలని రాష్ట్ర కార్మిక, ఉపాధికల్పన, శిక్షణ శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి సంజయ్ కుమార్ సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ఆయా జిల్లాలలో నెలకొల్పిన అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ల భవన నిర్మాణాలు, నూతన కోర్సులలో అడ్మిషన్లకు సంబంధించిన ప్రగతిపై శుక్రవారం ప్రిన్సిపల్ సెక్రెటరీ సంజయ్ కుమార్ కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఏటీసీ భవనాల నిర్మాణ పనులు వేగవంతంగా జరిగేలా చూడాలన్నారు. వీటి నిర్మాణాలు పూర్తయ్యేంత వరకు ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ కేంద్రాలలో (ఐ.టీ.ఐ)లలో ఏటీసీ కోర్సులను కొనసాగించేలా ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపట్టాలని సూచించారు. అవసరమైతే ఐ.టీ.ఐలలో విద్యుత్ సామర్థ్యాన్ని పెంపొందించుకోవాలని, ఏటీసీ కేంద్రాలకు కేటాయించిన అధునాతన యంత్రసామాగ్రిని అభ్యర్థులకు శిక్షణ అందించేందుకు వినియోగించాలన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాజీవ్ గాంధీ మాట్లాడుతూ, నిజామాబాద్, బోధన్, కమ్మర్పల్లి ఏటీసీ కేంద్రాల నిర్మాణ పనులు వివిధ దశలలో కొనసాగుతున్నాయని, ప్రవేశాలకు సంబంధించి విస్తృత ప్రచారం నిర్వహిస్తూ అడ్మిషన్లలో పురోగతి సాధించామని తెలిపారు.

వీ.సీ అనంతరం కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సంబంధిత అధికారులతో సమావేశమయ్యారు. ఏటీసీ కేంద్రాలలో ప్రవేశాల ప్రక్రియను వేగవంతం చేయాలని, నిర్దేశిత కోర్సులలో శిక్షణ ప్రారంభించేందుకు అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలని ఆదేశించారు. తొలి విడతగా జిల్లాలోని నిజామాబాద్, బోధన్, కమ్మర్పల్లిలో ఏటీసీ కేంద్రాలను ప్రభుత్వం మంజూరు చేసిందని, మ్యానుఫ్యాక్చరింగ్ ప్రాసెస్ కంట్రోల్ ఆటోమేషన్ (ఒక సంవత్సరం కాల వ్యవధి) కోర్సు, ఇండస్ట్రియల్ రోబోటిక్స్ అండ్ డిజిటల్ మ్యానుఫ్యాక్చరింగ్ టెక్నిషియన్స్ (ఒక సంవత్సరం), ఆర్టిసన్ యూజింగ్ అడ్వాన్స్ టూల్ (ఒక సంవత్సరం), బేసిక్ డిజైనర్ అండ్ వర్చ్యువల్ వెరిఫైర్-మెకానికల్ (రెండు సంవత్సరాలు), అడ్వాన్స్ సీ.ఎన్.సీ మషీనింగ్ టెక్నీషియన్ (రెండు సంవత్సరాలు), మెకానిక్ ఎలెక్ట్రిక్ వెహికల్ (రెండు సంవత్సరాలు) కోర్సులలో శిక్షణ అందించడం జరుగుతుందన్నారు. ఈ కోర్సులను పూర్తి చేసుకున్న వారికి వివిధ కంపెనీలలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించడమే కాకుండా, ప్రభుత్వరంగ సంస్థల్లోనూ ఉద్యోగాలు పొందేందుకు ఈ అధునాతన కోర్సుల శిక్షణ దోహదపడుతుందని కలెక్టర్ సూచించారు. పదవ తరగతి ఉత్తీర్ణులైన వారు ఈ కోర్సులలో చేరేందుకు అర్హులని తెలిపారు. ప్రవేశాల కోసం ఆసక్తి గల అభ్యర్థులు నిజామాబాద్ ప్రభుత్వ బాలుర(పాత) ఐ.టీ.ఐ, బోధన్ ప్రభుత్వ ఐ.టీ.ఐ, కమ్మర్పల్లి ప్రభుత్వ ఐ.టీ.ఐలో నేరుగా ఇంటర్వ్యూకు హాజరు కావచ్చని సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ అంకిత్, ఆర్మూర్ ఆర్డీఓ రాజాగౌడ్, ఐ.టి.ఐ కళాశాలల ప్రిన్సిపాల్స్ పాల్గొన్నారు.

భూంపల్లి గ్రామాన్ని సందర్శించిన సిఈఓ



మాట్లాడుతున్న సిఈఓ

నవతెలంగాణ-సదాశివనగర్

మండల ప్రత్యేక అధికారి సీఈఓ జెడ్పి చందర్ నాయక్ భూంపల్లి గ్రామపంచాయతీ పరిధిలో శానిటేషన్ కార్యక్రమాలు, పల్లె దవఖాన, జడ్పిహెచ్ఎస్ స్కూల్ సందర్శించి వివిధ కార్యక్రమాలను పరిశీలించారు. ఆయన వెంట ఎంపీడీవో సంతోష్ కుమార్, ఎంపీఓ సురేందర్ రెడ్డి, ఎపిఎం రాజిరెడ్డి, ఏపీవో శ్రీనివాస్, ఈసీ మధు, పంచాయతీ కార్యదర్శి ప్రకాష్ గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

వర్మి కంపోస్ట్ షెడ్డును సద్వినియోగం చేసుకోవాలి



మాట్లాడుతున్న డిఆర్‌డిఏ పీడీ సురేందర్

నవతెలంగాణ-లింగంపేట్

రైతులు వర్మి కంపోస్ట్‌ను సద్వినియోగం చేసుకోవాలని డిఆర్‌డిఏ పీడీ సురేందర్ సూచించారు. శుక్రవారం లింగంపేట్ మండల కేంద్రంలోని వర్మి కంపోస్ట్ షెడ్డును ఆయన సందర్శించారు. వర్మి కంపోస్టుల్లో రైతులు ఎరువులు తయారు చేసుకోవచ్చున్నారు. సేంద్రియ ఎరువులు తయారుచేసుకొని పంట పొలాలకు ఉపయోగించుకోవచ్చు అని అన్నారు. తడి చెత్త పొడి చెత్త ద్వారా సేంద్రియ ఎరువులు తయారు చేసుకోవచ్చని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఐకెపి ఎపిఎం శ్రీనివాస్ ఎంపీఓ మలహరి కార్యదర్శి శ్రావణ్ కుమార్ సిసి మెహెర్ తదితరులు ఉన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నిజామాబాద్
శనివారం | అక్టోబర్ 26, 2024 | www.navatelangana.com

రైల్వే బ్రిడ్జి పనులు పరిశీలన

నవతెలంగాణ-మాక్లూర్

మండలంలోని మామిడిపల్లి గ్రామ శివారులో కొన సాగుతున్న రైల్వే బ్రిడ్జి పనులను అధికారులు శుక్రవారం పరిశీలించారు. పనులు పూర్తి కావస్తున్న సందర్భంగా రైల్వే బ్రిడ్జి నుంచి లారీలు గాని బస్సులు గాని డైవర్షన్ కోసం పలు దారులను పరిశీలించారు. నవంబర్ మొదటి నుంచి ట్రాపిక్‌ను ఏదారినుండి మరల్చాలో చూశారు. కార్యక్రమంలో ఆర్డీవో రాజేంద్ర కుమార్, ఎసిపి రాజా వెంకట్ రెడ్డి, ట్రాపిక్ ఎసిపి టీ. నారాయణ, ఆర్ఎం జన్ రెడ్డి, తహశీల్దార్ శేఖర్, మండల పంచాయతీ అధికారి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.


రైల్వేబ్రిడ్జి పనులు పరిశీలిస్తున్న ఆర్డీవో

రుణాలు సకాలంలో చెల్లించాలి

నవతెలంగాణ-రెంజల్

మండలంలోని సాటాపూర్ క్లస్టర్ పరిధిలోని ఎస్బిఐ బ్యాంకులో సిబిఆర్ ప్రత్యేక సమావేశాన్ని శుక్రవారం ఏర్పాటు చేసినట్టు ఐకెపి ఏపీఎం చిన్నయ్య పేర్కొన్నారు. ఈ బ్యాంకు పరిధిలో 350 డ్వాక్రా గ్రూపులు ఉండగా 25 కోట్ల రూపాయల ఇచ్చినట్టు తెలిపారు. దీనిలో మూడు సంఘాలు మాత్రమే ఏడు లక్షల రూపాయల ఎన్‌పిఏ ఉందని ఆయన అన్నారు. ఈ మూడు సంఘాలు తాము తీసుకున్న రుణాలు సకాలంలో చెల్లించి తిరిగి రుణాలు పొందాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో బ్యాంకు మేనేజర్ ఎస్ ఎల్ ఎన్ శాస్త్రి, ఫీల్డ్ ఆఫీసర్ నాగేంద్రబాబు, సీసీలు రాజయ్య, సునీత, ఆయా గ్రామాల అధ్యక్ష ,కార్యదర్శులు, వివో ఏలు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఏపీఎం

నిర్మాణంలో నాణ్యమైన వస్తువులను వాడాలి

- వైస్ ఛాన్సలర్
- సైన్స్‌బిల్డింగ్ పనులు పరిశీలన

నవతెలంగాణ-డిచ్‌పల్లి

తెలంగాణ యూనివర్సిటీలో నూతనంగా నిర్మాణంలో ఉన్న సైన్స్ కళాశాల బిల్డింగును వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ టీ.యాదగిరి రావు, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డాక్టర్ ఎం యాదగిరి తో కలిసి సందర్శించారు. నిర్మాణంలో నాణ్యమైన వస్తువులను వాడాలని సూచించారు. ల్యాబ్ లకు తరగతి గదులకు అనుగుణంగా నిర్మాణాలు చేయాలని ఆదేశించారు. అనంతరం న్యాయ కళాశాలలో పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేసి పరీక్షల నిర్వహణ పకడ్బందీగా ఉండాలని అధికారులకు సూచించారు.

హెల్త్ సెంటర్‌ను సందర్శించిన వీసీ..

హెల్త్ సెంటర్ ను సందర్శించి పరికరాలను, మెడిసిన్స్ టాబ్లెట్,టానిక్ సిరప్ లను పరిశీలించారు. అనంతరం డాక్టర్ తో మాట్లాడుతూ నాణ్యమైన మందులు అందించాలన్నారు.

బాలికల వసతి గృహాన్ని సందర్శించిన వీసీ

బాలికల వసతి గృహాన్ని తనిఖీ చేసి బాలికలకు రుచికరమైన, రుచికరమైన, నాణ్యమైన భోజనం సమయానికి అందించాలని హాస్టల్లో ఉండే బాలికలకు ఎలాంటి సమస్యలు రాకుండా చూడాలని హాస్టల్ చుట్టుపక్కల పిచ్చి మొక్కలను తొలగించి పరిశుభ్రత పాటించడానికి చర్యలు తీసుకోవాలని వార్డెన్ డాక్టర్ కిరణ్మయిని చీఫ్ వార్డెన్ ఐలేని మహేందర్ ను ఆదేశించారు.


పనులను పరిశీలిస్తున్న వైస్ ఛాన్సలర్

- క్రీడలతో మానసిక ఒత్తిడిని దూరం
- వీసీ టీ. యాదగిరి రావు

నవతెలంగాణ-డిచ్‌పల్లి

తెలంగాణ యూనివర్సిటీ ఇంటర్ కాలేజ్ బాడ్మింటన్ మెన్ సెలెక్షన్స్ తెలంగాణ యూనివర్సిటీ క్రీడా మైదానంలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ టి. యాదగిరిరావు తన చాంబర్లో క్రీడాకారుల ఉద్దేశించి మాట్లాడారు. క్రీడలు మానసిక ఒత్తిడిని దూరం చేసి శారీరక ఉల్లాసాన్ని కలిగిస్తాయని పేర్కొన్నారు.

యూనివర్సిటీ స్పోర్ట్స్ డైరెక్టర్ డాక్టర్ జి బాలకృష్ణ ఆధ్వర్యంలో ఈ సెలక్షన్లు పూర్తి చేశారు. ఈ సెలెక్షన్స్ కి ఉమ్మడి జిల్లా నుండీ దాదాపు 30 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. అందులో నుండి క్రీడా నైపుణ్యం కలిగిన ఐదుగురిని ఎంపిక చేశారు. ఈ ఎంపికైన వర్సిటీ బాడ్మింటన్ టీం చెన్నై లో జరుగు సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ టోర్నమెంట్‌లో ఈ నెల 26నుండి 29 వరకు జరుగు టోర్నిలో పాల్గొంటుందని ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ బి ఆర్ నేత తెలిపారు.

ఎంపికైన క్రీడాకారులు :

నీకేష్, ఉమేష్ (గిరాజ్ కళాశాల), అనిల్, సాయికుమార్ తెలంగాణ యూనివర్సిటీ, రోహన్, ట్రైబల్ వెల్ఫేర్ డిగ్రీ కళాశాల కామారెడ్డి ఎంపికయ్యారు.


మాట్లాడుతున్న వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్. టీ. యాదగిరి రావు

అంగన్వాడి కేంద్రం తనిఖీ


మాట్లాడుతున్న ఐసిడిఎస్ సూపర్వైజర్ అనురాధ

నవతెలంగాణ-బాల్కొండ

మండల కేంద్రంలోని అంగన్వాడి కేంద్రాన్ని శుక్రవారం ఐసిడిఎస్ సూపర్వైజర్ అనురాధ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కేంద్రంలోని చిన్నారులు, బాలింతలు, గర్భిణీలకు అందుతున్న పౌష్టికాహారాన్ని పరిశీలించారు. పిల్లలు ఆరోగ్యంగా, చురుగ్గా ఎదగాలంటే మెనూ ప్రకారం పౌష్టికాహారం తప్పనిసరిగా అందించాలని అంగన్వాడీ సిబ్బందిని ఆదేశించారు. ప్రీస్కూల్ ఎడ్యుకేషన్ చాలా ముఖ్యమైనదని పిల్లలకు అర్థమయ్యే రీతిలో బోధించాలని అన్నారు. ఈ సందర్భంగా చిన్నారులు పాడుతూ డ్యాన్స్ చేసిన రైమ్స్‌ను చూసి సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ సునీత తదితరులు పాల్గొన్నారు.

అంతర్జాతీయ ఉషూ పోటీల్లో విజయ్ విద్యార్థిని


ఉషూ పోటీల్లో ఎంపికైన విద్యార్థినిని ఎమ్. ఆకాంక్ష

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

నేషనల్ ఉషు ఫెడరేషన్ వారి ఆధ్వర్యంలో బటుమి ఓపెన్ ఇంటర్ నేషనల్ ఉషూ మార్షల్ ఆర్ట్స్ టోర్నమెంట్ పోటీల్లో విజయ్ హై స్కూల్లో పదవ తరగతి విద్యార్థి ఎమ్.ఆకాంక్ష క్వాయాన్ను విభాగంలో రజత పతకం, జియాను విభాగంలో కాంస్య పతకం సాధించింది. ఈపోటీలు ఈ నెల 17 నుండి 23 వరకు యూరప్ ఖండంలోని జార్జియా దేశంలో జరిగాయి. 8 దేశాల క్రీడాకారులు పాల్గొన్న ఈ పోటీల్లో అంతర్జాతీయ పోటీల్లో ప్రతిభ చూపిన ఆకాంక్షను విజయ్ హైస్కూల్ వ్యవస్థాపకులు డా. అమృతలత అభినందించారు.

అంబేద్కర్ చిత్రపటం అందజేత


అంబేద్కర్ చిత్రపటం అందజేస్తున్న అంబేద్కర్ సంఘం ప్రతినిధులు

నవతెలంగాణ-ముప్కాల్

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్.అంబేద్కర్ చిత్రపటాన్ని ముప్కాల్ గ్రామపంచాయతీ కార్యాలయానికి అంబేద్కర్ సంఘం ప్రతినిధులు సంజీవ్ థామస్ ఆధ్వర్యంలో శుక్రవారం పంచాయితీ కార్యదర్శి మల్లేష్ యాదవ్‌కు అందజేశారు. ఈ సందర్భంగా సంజీవ్ థామస్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌ను రాష్ట్ర, దేశ ప్రజలు గౌరవించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కార్యక్రమంలో గద్దల గంగారాం, నేర నర్సయ్య, గద్దల రమేష్, కట్ట మహేష్, పంచాయతీ సిబ్బంది తాహేర్, వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది పద్మ, ఆశ వర్కర్లు ఉమ, అమృత, తదితరులు పాల్గొన్నారు.

పిఆర్‌టియు సభ్యుని కుటుంబానికి రూ.లక్ష చెక్కు అందజేత


చెక్కు అందజేస్తున్న పీఆర్‌టీయూ నాయకులు

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లక్ష్మాపూర్‌లోస్కూల్ అసిస్టెంట్ ఇంగ్లీష్ టీచర్‌గా పని చేస్తూ ఇటీవల అకాల మరణం చెందినందుకు పిఆర్టియు తెలంగాణ స్టేట్‌లో క్రియాశీలక సభ్యత్వం తీసుకున్న మల్లికార్జున్ కుటుంబ సభ్యులకు శుక్రవారం లక్ష రూపాయల ఇన్సూరెన్స్ చెక్కును అందజేశారు. క్రియాశీలక సభ్యత్వాన్ని తీసుకొనడం వల్ల సంఘ సభ్యుని కుటుంబానికి సంఘం బాసటగా నిలవడానికి కారణమైందని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మోహన్ రెడ్డి, కిషన్, మండల విద్యాశాఖ అధికారి శ్రీనివాస్, కాంప్లెక్స్ హెచ్ఎం సురేందర్ రెడ్డి, లింగన్న ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి, మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మామిడి గోపి, ప్రవీణ్, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు గంట అశోక్ పాల్గొన్నారు.

మైనార్టీ రెసిడెన్షియల్‌లో వందశాతం ఉత్తీర్ణత

- రీజినల్ లెవెల్ కోఆర్డినేటర్, మొహమ్మద్ బషీరుద్దీన్

నవతెలంగాణ-రెంజల్

మండలకేంద్రంలోని మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలను రీజినల్ లెవెల్ కోఆర్డినేటర్ మహమ్మద్ బషీరుద్దీన్ శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి జిల్లాలో 19 మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలలు ఏర్పాటు చేసినట్టు తెలిపారు. వాటిలో 9 పాఠశాలలకు పక్కా భవనాలు ఉండగా మిగితావి అద్దె భవనాల్లో కొనసాగుతున్నాయని ఆయన పేర్కొన్నారు. నాలుగు సంవత్సరాలుగా మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలల్లో 100శాతం ఉత్తీర్ణత సాధించారని ఆయన స్పష్టం చేశారు. కోటగిరి పాఠశాలలో బస చేసి పాఠశాల పనితీరును పరిశీలించినట్టు చెప్పారు. మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలలో సుమారుగా 7000 మంది విద్యార్థినులు చదువుతున్నారని అన్నారు. రెంజల్ మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలలో ఐదో తరగతి నుంచి పదవ తరగతి 382 మంది బాలికలు, ఇంటర్మీడియట్‌లో 160 మంది ఉన్నారని ఆయన పేర్కొన్నారు. కెమిస్ట్రీ లెక్చరర్ అనారోగ్యంతో నాలుగు నెలలు సెలవుపై వెళ్లగా, ఆమె స్థానంలో కొత్తవారిని వారం రోజుల్లోపు తీసుకుంటామని ప్రిన్సిపాల్ ఆర్షియా నజాం తెలిపారు. ఈ 19 పాఠశాలలో ఖాళీగా ఉన్న ఖాళీలను త్వరలో భర్తీ చేయడానికి ఆహ్వానిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఆయన వెంట ప్రిన్సిపల్ ఆర్షియా నజాం ఉన్నారు.


మాట్లాడుతున్న రీజినల్ లెవెల్ కోఆర్డినేటర్

స్కూల్ బస్సును ఢీ కొన్న ఆర్టీసీ బస్సు..

నవతెలంగాణ-డిచ్‌పల్లి

మండలం లోని ధర్మారం (బి) గ్రామంలోని దేనా బ్యాంక్‌కు సమీపంలో స్కూల్ బస్సును ఆర్టీసీ బస్సు ఢీకొన్న ఘటన డిచ్ పల్లి మండలం లోని ధర్మారం(బి) లో చోటు చేసుకుంది. శుక్రవారం ఓ ప్రైవేట్ స్కూల్ బస్సు యూటర్న్ తీసుకుంటూ వెనుక నుంచి వచ్చిన ఆర్టీసీ బస్సును ఢీ కొట్టింది. దీని వెనక ఉన్న మరో బస్సు ఆర్టీసీ బస్సు ఢీకొన్నాయి. దీంతో ఒక్కసారిగా ఉలిక్కి పడ్డారు. పలువురికి స్వల్ప గాయాలు కాగా చికిత్స నిమిత్తం నిజామాబాద్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

ఇందిరమ్మ కాలనీలో నీటి సమస్య పరిష్కారం

- హర్షం వ్యక్తం చేస్తున్న కాలనీ వాసులు

నవతెలంగాణ-ముప్కాల్

మండల కేంద్రంలోని ఇందిరమ్మ కాలనీలో నీటి సమస్యను పరిష్కరించాలని కాలనీ వాసులు పంచాయతీ సెక్రటరీకి వినతిపత్రం అందజేసిన విషయం పాఠకులకు తెలిసిందే. ఈ క్రమంలో శుక్రవారం పంచాయతీ సిబ్బందితో కలిసి పంచాయతీ సెక్రటరీ మల్లేష్ యాదవ్ కాలనీకి వెళ్లి నీటి సమస్యను కాలనీ వాసులకు అడిగి తెలుసుకున్నారు. సత్వరమే నీటి సమస్యను పరిష్కరించారు. మీషన్ భగీరథ పైప్ లైన్ లీకేజీతో నీరు సరిగా సరఫరా కాలేదని అన్నారు. పైప్ లైన్ వద్ద పనులు పూర్తి చేశామని చెప్పారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు పంచాయతీ సెక్రటరీకి, కార్యాలయ సిబ్బందికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో పంచాయతీ కారోబార్ తాహెర్, సిబ్బంది గణేష్, సాంబయ్య, మల్లేష్, కాలనీ వాసులు తదితరులు ఉన్నారు.


పైప్‌లైన్ సరిచేస్తున్న సిబ్బంది

బీడీ యూనియన్ జిల్లా మహాసభను జయప్రదం చేయండి

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

నవంబర్ 16న నిర్వహించే బీడీ యూనియన్ జిల్లా మహాసభ ను జయప్రదం చేయాలని ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి వై. ఓమయ్య అన్నారు. ఏఐటీయూసీ ఆధ్వర్యంలో బీడీ కార్మిక సంఘం జిల్లా మహాసభలు కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వై. ఓమయ్య మాట్లాడుతూ నిజామాబాద్ జిల్లాలో బీడీ కార్మిక సంఘం మహాసభలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ మహాసభలకు జిల్లాలోని బీడీ కార్మికులు, టేకేదారులు, బట్టి వాల, ప్యాకర్లు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ మహాసభల్లో బీడీ కార్మికుల సమస్యలపై చర్చించి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల కార్మిక వ్యతిరేక విధానాలపై భవిష్యత్తు పోరాటానికి కార్మిక వర్గాన్ని సన్నద్ధం చేయనున్నట్టు తెలిపారు. ఈ మహాసభలో జిల్లాలోని కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు టి .చక్రపాణి బీడీ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భానుచందర్ నాయకులు దుంపిన మహేష్, ఎం.మల్లు భాయ్, సాయి తదితరులు పాల్గొన్నారు.



కరపత్రాలను ఆవిష్కరిసుత్ను ఏఐటీయూసి నాయకులు

రతన్ టాటాకు ఘన నివాళి


నివాళ్లు అర్పిస్తున్న ఏఐఏ ఇన్సూరెన్స్ ప్రతినిధులు

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

మహనీయుడు రతన్ టాటాకు టాటా ఏఐఏ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించారు. నగరంలోని ప్రెస్ క్లబ్ వద్ద శుక్రవారం రతన్ టాటా సంస్మరణ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా టాటా ఏఐఏ ఇన్సూరెన్స్ వారు మాట్లాడుతూ ఆయన దాతృత్వం, వ్యాపార రంగంలో ఆయన చేసిన ఎనలేని కృషి, సేవా రంగంలో ఆయన చూపిన దార్శనికత ఆయనలో ఉన్న మానవతా కోణాలన్నారు. ఇవన్నీ ఆయనని ఈ భారత సమాజంలో చిరస్మరణీయున్ని చేస్తాయని పలువురు పేర్కొన్నారు. మన దేశాన్ని వ్యాపార రంగంలో ప్రపంచ దేశాల సరసన నిలిపిన మహనీయుడు, ఎన్నో మారూముల ప్రాంతాల్లో విద్య , వైద్యం, ఆరోగ్య సంరక్షణ పట్ల అవగాహన కల్పిస్తూ మంచినీటి ప్రాజెక్టులు, స్కూల్లు హాస్పిటల్స్ ఏర్పాటు చేసిన మహనీయుడని అన్నారు. దేశ రక్షణ వ్యవస్థకు అవసరమైన అధునాతన పరికరాలు సమకూర్చార తెలిపారు. దేశంలో అనేక రాష్ట్రాల్లో ప్రకృతి విలయాలు సంభవించిన కరోనా లాంటి భయంకరమైన వ్యాధులు సంభవించిన సమయంలో దేశాన్ని కుదిపేసిన స్వచ్ఛందంగా ఒక ట్రస్ట్ ని స్థాపించి నేటికి టాటా సంపాదనలోనుంచి 66 శాతం ఈ దేశ పౌరుల అభ్యున్నతికి సంక్షేమానికి వెచ్చించమని చెప్పిన ఒకే ఒక గొప్ప మానవతా వ్యక్తి రతన్ టాటా అని అన్నారు. కార్యక్రమంలో హబీబ్ మియా .ప్రసాద్ రెడ్డి, సాయిరాం పవిత్ర, శారద, సిరిపురం రవీందర్, భవాని తదితరులు పాల్గొన్నారు.

ఉరేసుకొని ఒకరి ఆత్మహత్య

నవతెలంగాణ-డిచ్‌పల్లి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లోని నెల్లూరు జిల్లా తిమ్మారెడ్డి పల్లికి చెందిన షేక్ అబ్దుల్ జిలాని (34) గత నెల క్రితం ఇందల్ వాయి పోలీస్ స్టేషన్ పరిధిలోని గన్నారంలో ఇంటి పని చేయడానికి మేస్త్రి వద్ద కూలీగా వచ్చాడు. మృతుడు గురువారం రాత్రి మద్యం మత్తులో ఉండి పనిచేసే ఇంట్లోనే ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్‌హెచ్ఓ మనోజ్ కుమార్ తెలిపారు. మృతునికి భార్య, కూతురు ఉన్నారు. కుటుంబ సబ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి కి తరలించారు.

కాంగ్రెస్ పార్టీలో చేరిక


కాంగ్రెస్‌లో చేరిన్న తాజా మాజీ ఎంపీపీ శివలింగ

నవతెలంగాణ-మోర్తాడ్

రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి పనులకు ఆకర్షితుడై నియోజకవర్గంలో మరింత అభివృద్ధి పనులు జరగడానికి కాంగ్రెస్ పార్టీలో చేరినట్టు తాజా మాజీ ఎంపీపీ శివలింగ శ్రీనివాస్ తెలిపారు. శుక్రవారం బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి సమక్షంలో ఆయన పార్టీలో చేరారు. బాల్కొండ నియోజకవర్గంలో పార్టీ ఇన్చార్జి ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో నియోజకవర్గ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తూ ప్రజా పాలనకు పాల్పడతానని అన్నారు.

రక్తదానం చేసిన ఎస్ఐ

నవతెలంగాణ-రెంజల్

పోలీస్ అమరవీరుల సంస్మరణ సభలో బోధన్ సర్కిల్లో ఏర్పాటు చేసిన రక్తదానం శిబిరంలో రెంజల్ ఎస్సై ఈ. సాయన్న రక్తదానం చేశారు. పోలీసుల త్యాగాలు మరువలేనివని బోధన్ ఏసిపి శ్రీనివాస్ స్పష్టం చేశారు. ఈ శిబిరంలో పోలీసులతో పాటు స్థానిక యువత రక్తదానంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో ఏసీపీ శ్రీనివాస్, సీఐ వెంకటనారాయణ, ఎస్సైలు ఈ. సాయన్న, వంశీకృష్ణ రెడ్డి, పి. సాయన్న, మచ్చేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. రెంజల్ గ్రామానికి చెందిన తిరుపతి బుజ్జి, స్వయంగా నుంచి వచ్చి రక్త దానం చేయడం అభినందనీయమని ఎస్ఐ పేర్కొన్నారు. యువత స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేయాలని ఆయన కోరారు.


రక్తదానం చేస్తున్న ఎస్ఐ ఈ. సాయన్న

'ఏకలవ్య కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి'


మాట్లాడుతున్న రాష్ట్ర అధ్యక్షులు

నవతెలంగాణ-డిచ్‌పల్లి

ఆదివాసీ ఎరుకలతెగ అభివృద్ధికోసం ఎన్నికల సమయంలో కాంగ్రెస్‌పార్టీ ఇచ్చిన హామీమేరకు ఏకలవ్య కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని ఎరుకల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కండెల వెంకటేశ్వర్లు అన్నారు. మండలకేంద్రంలోని ఎరుకల వాడలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. 500కోట్ల బడ్జెట్ కేటాయించాలని కార్పొరేషన్ చైర్మన్‌ను ఏర్పాటు చేయాలని ఎరుకల తెగకు ప్రత్యేక ఎస్‌టీ కమిషన్‌ను ఏర్పాటు చేసి చైర్మన్ పదవి ఎరుకల తెగకు ఇవ్వాలని అన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు కె. వెంకన్న, జిల్లా నాయకులు కండెల రాములు, కండెల శ్రీను, వనం రాములు, కండెల సుంకయ్య, కండెల లక్ష్మణ్, సమ్మయ్య, పవన్, మహిళా సంఘం నాయకులు వనం గంగమ్మ, కండెల శారద, కండెల పోచమ్మ, కండెల పెంటమ్మ పాల్గొన్నారు.

బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులకు సన్మానం


ఉపాధ్యాయులను సన్మానిస్తున్న ప్రధానోపాధ్యాయులు

నవతెలంగాణ-ఆర్మూర్

పట్టణంలోని వడ్డెర కాలనీ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల నుండి బదిలీపై వెళుతున్న రాజేంద్ర ప్రసాద్, సంధ్య రాణి, భాగ్యలక్ష్మికి శుక్రవారం సన్మానం చేశారు. ప్రధానోపాధ్యాయులు తుమ్మల లక్ష్మణ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వీడ్కోలు కార్యక్రమంలో ఉపాధ్యాయులను శాలువా పూల మాలలతో జ్ఞాపికలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రముఖ న్యాయవాది, మున్సిపల్ కౌన్సిలర్ సంగీతా ఖాందేష్ హాజరై ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సంగీతా ఖాందేష్ మాట్లాడుతూ విద్యార్థులు ప్రణాళికా బద్ధంగా, శ్రద్ధగా చదువుకునేలా ఉపాధ్యాయులు ప్రోత్సహిస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు తుమ్మల లక్ష్మణ్ , కాంగ్రెస్ నాయకులు ఖాందేష్ సత్యం ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
5
నిజామాబాద్-కామారెడ్డి
శనివారం | అక్టోబర్ 26, 2024 | www.navatelangana.com

బాధిత కుటుంబాలకు భరోసా



నవతెలంగాణ - భీంగల్ రూరల్

మండల కేంద్రంలోని మాజీ జెడ్పిటిసి రవి వాళ్ళ తండ్రి అనారోగ్యంతో బాధపడుతున్నారన్న విషయం తెలిసిన ఎమ్మెల్యే ప్రశాంత్‌రెడ్డి శుక్రవారం పరామర్శించి తానున్నానని భరోసానిచ్చారు. అనంతరం బడా భీంగల్ గ్రామానికి చెందిన ఈనాడు విలేకరి ధనుంజయ వాళ్ల నాన్న ముత్తెన్న చనిపోవడంతో వారి కుటుంబాన్ని పరామర్శించారు. కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మైక్రో ఫైనాన్స్‌లు, వార సంఘాల వద్ద రుణాలు తీసుకోవద్దు



పాల్గొన్న ఐకేపీ సీసీలు, వీవోలు

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

మైక్రో ఫైనాన్స్‌ల వద్ద, వార సంఘాల వద్ద రుణాలు తీసుకోవద్దని ఏపిఎం రవీందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండలకేంద్రంలో మండల సమాఖ్య కార్యాలయంలో కార్యవర్గ సమావేశం ఏర్పాటు చేశారు. మహిళా శక్తి కార్యక్రమంపై మాట్లాడారు. సీసీలు, విఓల అధ్యక్షులు, సిబ్బంది పాల్గొన్నారు.

జీజీహెచ్‌కు డిజిటల్ రేడియో గ్రఫీ

● ఆస్పత్రిలో ప్రారంభించిన రోటరీ 3150 గవర్నర్ రో.శరత్‌చౌదరి

నవతెలంగాణ-కంఠేశ్వర్

జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో రోటరీ గ్లోబల్ గ్రాంట్ సహకారంతో ఏర్పాటు చేసిన 28.30 లక్షల విలువ గల నూతన డిజిటల్ రేడియోగ్రఫీ వ్యవస్థను రోటరీ జిల్లా 3150 గవర్నర్ (తెలంగాణ ఆంధ్ర రీజియన్ ప్రాంతాల 100 క్లబ్బుల నకు సంబంధించిన) రో. శరత్ చౌదరి శుక్రవారం ప్రారంభించినట్లు క్లబ్ ఆఫ్ నిజామాబాద్ అధ్యక్షులు బిరెల్లి విజయరావ్ తెలిపారు. ఈ సందర్భంగా గవర్నర్ శరత్ చౌదరి మాట్లాడుతూ.. రోటరీ క్లబ్ ఆఫ్ నిజామాబాద్ గ్లోబల్ గ్రాంట్ కింద రోటరీ క్లబ్ ఆఫ్ అట్లాంట సౌత్ రోటరీ క్లబ్ ఆఫ్ బాల్విన్ రోటరీ క్లబ్ ఆఫ్ సింగపూర్ రోటరీ క్లబ్ ఆఫ్ గ్లోబల్ సహకారంతో జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి డిజిటల్ రేడియోగ్రఫీ సిస్టంను అందజేసినట్టు తెలిపారు. ఈ ఎక్స్ డ్రే మిషిన్ ఒక నిమిషం వ్యవధిలోనే ఫిలింని డిజిటల్ టెక్నాలజీ ద్వారా డాక్టర్‌కు వాట్సాప్ సందేశంలో పంపిచనున్నట్టు తెలిపారు. దీని ద్వారా చికిత్స మరింత త్వరగా అందుతుందని ఈ ప్రత్యేక మిషిన్ ద్వారా ప్రజలకు మరింత సహకారాలు అందుతాయని తెలిపారు.

ఉత్తర తెలంగాణలోనే నిజామాబాద్ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి మహారాష్ట్ర కర్ణాటక సరిహద్దు ప్రాంతాల నుంచి ఎంతోమంది పేద రోగులు చికిత్స నిమిత్తం నిత్యం వస్తుంటారని, అలాంటివారికి రోటరీ క్లబ్ ద్వారా వైద్య సేవలు అందడం



సంతోషకరమన్నారు. కార్యక్రమంలో రోటరీ క్లబ్ జిల్లా అధ్యక్షులు విజయరావు, జనరల్ సెక్రెటరీ గంగారెడ్డి, ట్రెజరర్ భరత్ పటేల్, మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ శివప్రసాద్, ప్రభుత్వ ఆసుపత్రి ఏడి, రేడియాలజీ హెచ్ఓడి , పి డి జి డి గౌతమ్ రోటరీ క్లబ్ ఆఫ్ నిజామాబాద్ సభ్యులు, కోశాధికారి జ్ఞాన ప్రకాష్, రామకృష్ణ, డాక్టర్ హరిశ్ స్వామి, గ్లోబల్ విజడ్ సభ్యులు సురేస్ పోరూరి, వేద్ ప్రకాష్ మిట్టల్ తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఔట్‌సోర్సింగ్ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలి

నవతెలంగాణ-ఆర్మూర్

ఔట్సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ స్టాఫ్ అవుట్సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు నర్సింగ్ రావు అన్నారు. జీవో ఎంఎస్ నంబర్-4 ప్రకారం అవుట్సోర్సింగ్ ఉద్యోగుల వేతనాలు 2021 జూన్ నుండి 30శాతం పెంచడం జరిగిందని, పెరిగిన వేతనాలు 2023 జూలై నుండి మాత్రమే చెల్లించటం జరిగిందని అన్నారు. ఈ విషయమై చైర్పర్సన్‌కు, కమిషనర్ విన్నవించినట్టు తెలిపారు. కార్మికుల విద్య అర్హతను బట్టి ప్రమోషన్లు ఇవ్వాలని, కనీస వేతనం 26,000 నిర్ణయించాలని అన్నారు. ఈఎస్ఐ, పీఎఫ్ సకాలంలో చెల్లించి కార్డులు ఇవ్వాలని అన్నారు. కార్యక్రమంలో పట్టణ మున్సిపల్ కార్మిక సంఘం అధ్యక్షులు బాబురావు ,తదితరులు పాల్గొన్నారు.

సూపర్‌వైజరీ సప్లిమెంటరీ ఫీడింగ్‌పై శిక్షణ



శిక్షణలో పాల్గొన్న అంగన్‌వాడీ టీచర్లు, ఏఎన్ఎంలు, ఆశావర్కర్లు

నవతెలంగాణ-డిచ్‌పల్లి

డిచ్ పల్లి మండల కేంద్రంలోని ఘన్పూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని మానవతా సదన్‌లో మండలంలోని డిచ్ పల్లి, రాంపూర్, నడిపల్లి సెక్టార్ కీ చెందిన అంగన్వాడీ టీచర్స్, ఏఎన్ఎం, ఆశాలకు సూపర్ వైజరీ సప్లి మెంటరీ ఫీడింగ్ ప్రోగ్రాం పైన శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిచ్ పల్లి ప్రాజెక్ట్ సి డి పి వో స్వర్ణలత పాల్గొని మాట్లాడారు. సూపర్ వైజర్లు మమత, బుజ్జి, భాగ్య లక్ష్మీ, ఆర్‌బిఎస్‌కె డాక్టర్స్ తహిమినా ఫాతిమా, శివ ప్రసాద్, పోషణ్ అభియాన్ కో ఆర్డినేటర్, యన్ రాంబాబు, ఐటీ కోఆర్డినేటర్ రంజిత్ పాల్గొని శిక్షణనిచ్చారు.

బాధిత కుటుంబాలకు ఎమ్మెల్యే పరామర్శ



పరామర్శిస్తున్న ఎమ్మెల్యే ప్రశాంత్‌రెడ్డి

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మండల కేంద్రంలో పలువురు బాధిత కుటుంబ సభ్యులను రాష్ట్ర మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి శుక్రవారం పరామర్శించారు. మండల కేంద్రానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సైదు నర్సయ్య సతీమణి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కటికే శ్రీనివాస్ తల్లి ఇటీవల అనారోగ్యంతో మరణించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి,తన ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. ఎమ్మెల్యే వెంట బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రేగుంట దేవేందర్, రైతు విభాగం మండల అధ్యక్షులు బద్దం రాజశేఖర్, యువజన విభాగ మండల అధ్యక్షులు కొత్తపల్లి రఘు, నాయకులు రేంజర్ల మహేందర్, సంత రాజేశ్వర్, మల్కాయి రాజన్న, తదితరులు పాల్గొన్నారు.

వ్యాధులను అరికట్టడానికి దోమలను లార్వాదశలోనే తొలగించాలి



దోమల నివారణ మందు స్ప్రేచేయిస్తున్న ఆరోగ్యవిస్తరణ అధికారి

నవతెలంగాణ-డిచ్‌పల్లి

డెంగ్యూ ఫైలేరియా చిగురు గున్యా లాంటి వ్యాధులను అరికట్టడానికి దోమలను లార్వా దశలోనే తొలగించాలని మండల ఆరోగ్య విస్తరణ అధికారి వై శంకర్ అన్నారు. జాతీయ కీటక జనిత వ్యాధుల నియంత్రణ కార్యక్రమంలో బాగంగా ఇందల్ వాయి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గల అన్సాన్ పల్లి గ్రామంలో దోమల నివారణ కొరకు పైరిత్రిము, టిమో ఫాసులను స్ప్రే చేయించారు. ఈ సందర్భంగా మండల ఆరోగ్య విస్తరణాధికారి వైశంకర్ మాట్లాడుతూ మలేరియా, డెంగ్యూ ఫైలేరియా, చికున్ గున్యా లాంటి వ్యాధులను అరికట్టడానికి లార్వాదశలోనే తొలగించాలని, మురికి నీరు నిలువగల ప్రాంతాలలో ఆయిల్ బాల్స్ వదలాలని గ్రామ కార్యదర్శికి ఆదేశించారు. ఇంటింటికి తిరిగి మంచినీటిలో నివసించే ఈజిప్ట్ దోమ లార్వాలను పరిశీలించారు. శుక్రవారం ఫ్రైడే డ్రై డే కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటిలో పూల మొక్కలు, పాత సామాన్లలోగల నీటిని తొలగించి డ్రైడేగా మార్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి యశ్వంత్,ఆరోగ్య కార్యకర్త మమత, ఆశా కార్యకర్తలు భాగ్య, జులేఖ పాల్గొన్నారు.

జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

● సీపీఐ(ఎం) డివిజన్ కార్యదర్శి పల్లపు వెంకటేష్
● నేడు, రేపు సీపీఐ(ఎం) జిల్లా మహాసభలు



పోస్టర్లు ఆవిష్కరిస్తున్న నాయకులు

నవతెలంగాణ- ఆర్మూర్/మాక్లూర్

సిపిఎం 23వ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని సీపీఐ(ఎం) డివిజన్ కార్యదర్శి పల్లపు వెంకటేష్ అన్నారు. పట్టణంలోని శాస్త్రి నగర్ కార్యాలయంలో శుక్రవారం వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ మహాసభ జిల్లా కేంద్రంలో ఈనెల 26, 27 తేదీల్లో నిర్వహిస్తున్నట్టు తెలిపారు. 26 ఉదయం 10 గంటలకు నిజామాబాద్‌లోని ఎన్టీఆర్ చౌరస్తా నుండి రైల్వే స్టేషన్ మీదుగా రాజీవ్ గాంధీ ఆడిటోరియం ర్యాలీ ఉంటుందన్నారు. రాజీవ్ గాంధీ ఆడిటోరియంలో సభ ఉంటుందని తెలిపారు. ఈ సభకి రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎస్. వీరయ్య, పి జ్యోతి, పాలడుగు భాస్కర్, రాష్ట్ర కమిటీ సభ్యురాలు ఎస్.రామ హాజరవుతున్నారు. ఈ మహాసభల్లో పార్టీ సభ్యులు, సానుభూతిపరులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. గత మూడు సంవత్సరాలుగా చేసిన పనిని సమక్షించుకొని రాబోయే మూడు సంవత్సరాలకు ప్రణాళిక రూపొందించుకోనున్నట్టు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజలపై భారాలు పెట్టుబడిదారులకు అనుకూలంగా చట్టాల్ని మార్చటం రైతుల సమస్యలపై పేదలకు అందాల్సిన సబ్సిడీ సమస్యలపై చర్చించడం జరుగుతుందని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీల కోసం చర్చ జరుగుతుందని అన్నారు. కార్యక్రమంలో డివిజన్ కమిటీ సభ్యులు పి భూమన్న, నాయకులు బి.రవి, కుల్దీప్ శర్మ, ఓంకార్, వేముల రఘు, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న పల్లపు వెంకటేష్

మాక్లూర్ :జిల్లా కేంద్రంలో నిర్వహించే సిపిఐ(ఎం) పార్టీ జిల్లా మహా సభలను విజయవంతం చేయాలని డివిజన్ కార్యదర్శి పల్లపు వెంకటేష్ కోరారు. శుక్రవారం మండలంలోని దాస్ నగర్ సమీపంలో విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఈ నెల 26, 27 తేదీల్లో జిల్లా మహాసభలు నిర్వహిస్తున్నట్టు చెప్పారు. కార్మికులు, రైతులు, ఆశ వర్కర్లు, అవుట్సోర్సింగ్ ఉద్యోగస్తులు, పార్టీ శ్రేయోభిలాషులు హాజరై సభను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి కొండ గంగాధర్, జిల్లా నాయకులు ఇడగొట్టి సాయిలు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాల్లోనే వరి అమ్మాలి

ఐడిసిఎంఎస్ చైర్మెన్ తారచాంద్



కొనుగోలు కేంద్రం ప్రారంభిస్తున్న చైర్మన్

నవతెలంగాణ-ధర్పల్లి

రైతులు వరి ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కేంద్రాల్లోనే అమ్మకాలు జరపాలని డిసిఎంఎస్ చైర్మన్ తారచాంద్ నాయక్ అన్నారు. శుక్రవారం మండలంలోని సీతాయిపేట్, గుడి తండా, మద్దుల్ తండా, హొన్నజిపేట గ్రామాల్లో ఐకేపీ, ఐసిడిఎంఎస్ సొసైటీల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభం చేశారు. ఈసందర్భంగా అయన మాట్లాడుతూ వారం రోజుల్లో రైతులకు బ్యాంకుల్లో డబ్బులు జమ అవుతాయని తెలిపారు. సన్నరకం వరికి ప్రభుత్వం బోనస్ అందిస్తుందని అన్నారు. కేంద్రాల్లో గన్ని బ్యాగుల, లారీల మారె ఇతర సమస్యలు లేకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో ధర్పల్లి సొసైటీ చైర్మన్ చెలిమెల మల్లికార్జున్, ఒన్నాజిపేట్ సొసైటీ చైర్మన్ జనార్ధన్‌రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆర్మూర్ చిన్న బాలరాజ్, ఎంపిడిఓ బాలకృష్ణ, మంగిత్యా నాయక్, మాజీ ఎంపిటిసి మహాన్ లాల్, శ్రీనివాస్, అనసూయ, మమత, ఐకెపి మహిళా సంఘాల సభ్యులు, విడిసి సభ్యులు, ఒబిలు, గ్రామా అభివృద్ధి సభ్యులు, రైతులు పాల్గొన్నారు.

అన్ని రకాల పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలి : ఏఐకేపీఎంఎస్



సమావేశంలో మాట్లాడుతున్న సాయాగౌడ్

నవతెలంగాణ-డిచ్‌పల్లి

రైతులు పండించిన అన్ని రకాల పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని, జిల్లా వ్యాప్తంగా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని స్వామినాథన్ కమిటీ సిఫార్సు ప్రకారం రైతు పండించిన అన్ని రకాల పంట 50శాతం అదనపు ధర కల్పించి ఇవ్వాలని అఖిల భారత ప్రగతిశీల కార్మిక సంఘం (ఎఐకెపిఎంఎస్) నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నిజామాబాద్ జిల్లా కమిటీ సమావేశం డిచ్‌పల్లిలో శుక్రవారం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా సంఘం అధ్యక్షుడు సాయ గౌడ్ పాల్గొని మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పది నెలలు గడుస్తున్న హామీలను అమలు చేయడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని అన్నారు. వరి పంటకు 500 రూపాయలు బోనస్ ఇవ్వాలని నూతన రేషన్ కార్డులు ఇవ్వాలని, వ్యవసాయ కూలీలకు సంవత్సరానికి 12 వేల రూపాయలు అందించాలని సూచించారు. నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలి స్థలం ఉన్నవారికి ఇంటి నిర్మాణానికి 10 లక్షల రూపాయలు ఆర్థిక సహాయం అందించాలని వృద్ధులు వితంతువులకు, ఒంటరి మహిళలకు చేయూత పథకంలో నాలుగు వేల రూపాయల జీవన భృతిని తక్షణం అమలు చేయాలి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎఐకెపిఎంఎస్ జిల్లా కార్యదర్శి కిషన్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గంగాధర్, నాయకులు రాజేశ్వర్, పెద్దన్న, మోహన్, గంగమల్లు, ఒడ్డన్న, నసీర్, రాజలింగం తదితరులు పాల్గొన్నారు.

మహిళ సంఘ సభ్యులకు భీమా సౌకర్యం



మాట్లాడుతున్న ఏపీఎం వినోద్

నవతెలంగాణ- బోధన్

మహిళ సంఘాల సభ్యులకు భీమా సౌకర్యం కల్పించడం జరుగుతుందని కావున సంఘ సభ్యులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఐకేపీ చేయడం వినోద్ తెలిపారు.శుక్రవారం బోధన్ మండల సమాఖ్య సమావేశం ఐకేపీ కార్యాలయంలో నిర్వహించారు.ఈ సంధర్భంగ ఏపీఎం వినోద్ మాట్లాడుతూ బ్యాంక్ లింకేజ్ డిసెంబర్ వరకు 100శాతం పూర్తి చేయాలని సూచించారు. మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా మండల మహిళా సమాఖ్య నుండి నాగన్ పల్లి గ్రామానికి కోళ్ళ మదర్ యూనిట్‌కు రూ.2లక్షలు మంజూరు చేసినట్లు తెలిపారు. బ్యాంక్ లింకేజ్ తీసుకున్న ప్రతి మహిళా సంఘం సభ్యురాలికి ప్రభుత్వం భీమా ప్రీమియం చెల్లించి భీమా సౌకర్యం చెల్లిస్తుందని అన్నారు. సాదారణ మరణం సంబావిస్తే ఆ రోజు వరకు సభ్యురాలిపై ఉన్న అప్పును ప్రభుత్వం చెల్లిస్తుందన్నారు. ప్రమాదవశాత్తు మరణిస్తే 10 లక్షలు, శాశ్వత అంగ వైకల్యం సంభవిస్తే 5 లక్షల చెల్లిస్తుందన్నారు. ఈ సంవత్సరం బ్యాంక్ నుండి ఇచ్చిన రుణాల నుండి కొత్త గా 144 షాపులను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో అధ్యక్షురాలు పద్మావతి, కార్యద్శి ఖైరున్నీసా, కోశాధికారి అప్పరి, సీసీలు, కంప్యూటర్ ఆపరేటర్, అకౌటెంట్ పాల్గొన్నారు.

గేట్‌వాల్ ఏర్పాటు

నవతెలంగాణ-భీంగల్ రూరల్



సరిచేసిన పైప్‌లైన్



లీకవుతున్న నీరు

మండలంలోని జాగిర్యాల్ నుండి కుప్కాల్ వెళ్లే మిషన్ భగీరథ మెయిన్ పైప్ లైన్ లీకైంది. ఇది తెలిసిన నవ తెలంగాణ విలేకరి అధికారులకు తెలి పారు. వెంటనే వారు స్పందించి కొత్త గేట్‌వాల్‌ను అమర్చారు. దీంతో ప్రజలకు నీటి సమస్య తలెత్తలేదు.

గత ప్రభుత్వంలో మంజూరైన పనులను ఆపొద్దు

● ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి



శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే వేముల

నవతెలంగాణ-ఏర్గట్ల

ఏర్గట్ల, తాళ్ళ రాంపూర్, దోంచంద గ్రామాల్లో శుక్రవారం ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి పర్యటించారు. మండల కేంద్రంలో 15 లక్షల రూపాయలతో నిర్మించిన షాదీఖానా, తాళ్ళ రాంపూర్, దోంచంద గ్రామాల్లో 20 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన గ్రామపంచాయతీ కార్యాలయాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ... తమ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు నియోజకవర్గంలోని పలు గ్రామాలకు మంజూరైన అభివృద్ధి పనుల జీఓలను ప్రస్తుత ప్రభుత్వం రద్దుచేసిందని, ఇంకా కొన్ని పనులను ఆపేశారని అన్నారు. ఏ ప్రభుత్వం అయిన ప్రజలు ఎన్నుకున్నదేనని తెలిపారు. రోడ్లు, కుల సంఘాల భవనాలను ప్రస్తుత ప్రభుత్వం రద్దుచేయడం తగదని అన్నారు. గ్రామాల్లో నిలిపివేసిన అభివృద్ధి పనులను ప్రారంభించి, గ్రామాల అభివృద్ధికి సహకరించాలని డిమాండ్ చేస్తున్నానన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షులు పూర్ణానందం, మాజీ ఎంపీపీ ఉపేంధర్ రెడ్డి,మాజీ ఎంపీటీసీ జక్కని మధుసూదన్, ఏర్గట్ల, తాళ్ళ రాంపూర్ పీఏసీఎస్ చైర్మన్లు బర్మ చిన్న నర్సయ్య,పెద్దకాపుల శ్రీనివాస్ రెడ్డి, నాయకులు బద్దం శ్రీనివాస్ రెడ్డి, గద్దె గంగారాం, నెరేళ్ల లింగారెడ్డి, నాగిరెడ్డి రాజేంధర్,ఆశిరెడ్డి శ్రీనివాస్,సోమిరెడ్డి శ్రీనివాస్,క్యాతం దేవేంధర్, నాగిరెడ్డి చంద్రశేఖర్, ఏలూరి శ్రీను,తదితరులు పాల్గొన్నారు.